LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 73 సంచిక : 33 16.8.2002 శుక్రవారం 12 పేజీలు వెలపత్రి : రూ.3.00లు ప్రధాత : నెల్లూరు శ్రీరామమూర్తి

D.R. UTTHAMA ★★★ HOTEL

డి.ఆర్. ఉత్తమలో వింటర్ ఆఫర్

- వెజిటేరియన్ మీల్స్ (మధ్యాహ్నం మాత్రమే) Rs. 45/-
- అందరికీ అందుబాటులో ఎన్నో రకాల నాన్‌వెజ్ ఐటమ్స్ తలపు.
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ వుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టార్క్‌లతో కలిపి).

Phones : 317777 -10 Lines

బియ్యం దోపిడీపై దర్యాప్తుకు బిడియమెందుకు?

'పనికి ఆహార పథకం' రాజకీయ వివాద సుడిగుండంలో చిక్కుకుపోయింది. తెలుగుదేశం, కాంగ్రెస్‌ల మధ్య జగడానికి కాదు - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మనస్పర్థలకు కూడా ఇది కేంద్ర బిందువుగా మారింది.

ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వానికి చాలా ఆశలున్నాయి. కాలే కడుపుకు గంజినీళ్లు సంపాదించడమెట్లా అని దేవుళ్లాడుతుండిన ప్రభుత్వానికి పరమాన్నం లభించినట్లుగా దొరికింది ఈ పథకం. తెలుగుదేశం అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి ఖజానా వట్టి పోయివున్న సంగతి తెలిసిందే! గత ఆరేడేళ్లుగా తెల్లకాగితాలకు కూడా డబ్బు లేక అభివృద్ధి కార్యక్రమాలన్నిటికీ చరమ గీతం పాడింది ప్రభుత్వం. దానితో ఎమ్మెల్యేలలో తీవ్ర నిరాశా, నిస్పృహలు అలముకున్నాయి. నియోజకవర్గాలకు ఉత్తచేతులతో వెళ్తుంటే కార్యకర్తలు విసుక్కొంటున్నారని; ప్రజలకు ముఖం చూపించలేక పోతున్నామని ఎమ్మెల్యేలు ఆవేదన చెందేవారు. ఈ దశలో పనికి ఆహార పథకం దేముడిచ్చిన వరం వలె లభించింది. అప్పటికి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిగా వుండిన ఎం.వెంకయ్య నాయుడి పుణ్యాన కేంద్రం నుంచి బియ్యం బస్తాలు వరద వలె వచ్చి పడ్డాయి. గుజరాత్ సంక్షోభం వంటి సంఘటనలతో బిజెపి సర్కారు సమస్యల్లో పడినప్పుడల్లా వారికి తానిచ్చే మద్దతుకు బియ్యం బస్తాలను మారు బేరంగా పెట్టి, ఈ పథకాన్ని విస్తృతం చేశారు ముఖ్యమంత్రి.

దానితో ఒకే ఏడాది మూడున్నర వేల కోట్ల రూపాయల విలువైన 31లక్షల టన్నుల బియ్యం దక్కాయి. దేశంలో మరే రాష్ట్రానికీ ఇంత మొత్తం ఇవ్వలేదు కేంద్రం. పొరుగునే వున్న కర్ణాటకకు కేవలం ఒకటిన్నర లక్షల టన్నులు మాత్రం ఇచ్చారంటే - ఆంధ్ర పట్ల కేంద్ర సర్కారు ఎంతటి ప్రేమ ప్రదర్శించిందీ అర్థం చేసుకోవచ్చు.

అయితే, బియ్యం తేవడంలో చూపిన శ్రద్ధ, వాటి వినియోగంలో చూపకపోవడంతో ఇప్పుడు సమస్య వచ్చిపడింది. కాంగ్రెస్ పక్షాన పిసిసి, సిఎల్పీ నేతలిద్దరూ ఈ పథకం దుర్వినియోగంపై పెద్ద ఎత్తున ఆందోళన మొదలు పెట్టారు. అదే సమయంలో విజిలెన్స్ అధికారులు రాష్ట్రంలో పలు చోట్ల బియ్యం అక్రమ తరలింపును పట్టుకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ అక్రమాలన్నింటి వెనకా తెలుగుదేశం నేతల పేర్లు బయటకు వచ్చాయి. ఒకరికి ముగ్గురు మంత్రులు - కొత్తపల్లి సుబ్బారాయుడు, కె.ఇ.ప్రభాకర్, పి.రామసుబ్బారెడ్డిలకు ఇందులో ప్రమేయమున్నట్లు సాక్ష్యాలు లభించాయి. దానితో ప్రభుత్వం పరువుపోయింది. మొత్తం పనిలో 10శాతం అక్రమాలు నిజమేనని ముఖ్యమంత్రి స్వయంగా అంగీకరించవలసి వచ్చింది.

ఇందుకోసం ప్రభుత్వం విడుదల చేసిన పత్రం ఆధారంగా ఎఐసిసి కార్యదర్శి వి.హనుమంతరావు కేంద్ర సివిల్ సప్లయిస్ మంత్రి శరద్ యాదవ్ ఇంటి వాకిట్లో ధర్నాకు దిగారు. దానితో మంత్రి రాష్ట్రానికి బయలుదేరిన బియ్యాన్ని ఆపేశాడు. అది అవమానంగా భావించిన ముఖ్యమంత్రి అలకపాన్పు ఎక్కాడు. ఈ రగడ ఎక్కడకు దారితీస్తుందోనని భయపడిన బిజెపి జాతీయ అధ్యక్షుడు

కథనం 7వ పేజీలో



జిల్లా కాంగ్రెస్ కమిటీ తొలి సర్వ సభ్య సమావేశంలో - బి.సుందరరామిరెడ్డి, సి.వి.శేషారెడ్డి, అనం రామనారాయణరెడ్డి, ఎన్.జనార్దనరెడ్డి, బి.కృష్ణయ్య, సిహెచ్. దేవకుమార్‌రెడ్డి, నేదురుమల్లి రాజ్యలక్ష్మి.

ఎవరి జేబు నింపడానికి విద్యానిధి దండకాలు?

బాల కార్మికులను బడికి రప్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన చదువుల పండుగ జిల్లా అధికారుల పాలిట వరంగా మారినట్లుంది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం చిల్లిగవ్వ డబ్బు ఇవ్వలేదు. ఏ జిల్లాకు ఆ జిల్లా కలెక్టర్లు విద్యానిధి పేరుతో జనం నుంచి చందాలు దండి అవసరమైన పనులు చేయాలని ఆదేశమట. అందువల్ల ఆ పండుగ జరిగిననాన్ని రోజులు అయ్యవార్లను చావబాదేశారు. స్కూల్ పిల్లలను కూడదీసుకుని, కాగితపు అట్టలతో చేసిన టోపీలు నెత్తిన పెట్టి వీధులలో తిప్పడం నుంచి, పలకా బలపాలు పంచడం వరకు అన్ని బాధ్యతలు అయ్యవార్లకి అప్పచెప్పారు. ఘరోక ప్రక్క తెలుగుదేశం నేతలు ఎక్కడికక్కడ పార్టీ పరంగా కొన్ని కార్యక్రమాలు జరిపి, బాల కార్మికులను గుర్తించి, బడి వరకు తీసుక వెళ్లి వదిలేశారు. ఈ మొత్తం పండుగ పనులలో అధికారుల పాత్ర, వారి చేతి ఖర్చు నామమాత్రం.

అయితే పరీ - కలెక్టర్ గారు, విద్యా నిధికి చందాలు ఇవ్వమని బహిరంగంగా పత్రికలలో ప్రకటనలు చేశారు. ఆ విజ్ఞప్తికి స్పందించి వదాన్యులు రెండు లక్షల యాభై వేల వరకు విరాళాలు ఇచ్చారట. ఇది అధికార పూర్వకంగా జరిగిన వసూలు; దీనికి లెక్క పక్కలు కలెక్టర్ గారి దగ్గర వున్నాయి.

కలెక్టర్ పేరు చెప్పి ఎక్సైజ్ వంటి విభాగాలు వీధినపడ్డాయి;బాల కార్మికుల ధైన్యం ధనార్జన మార్గం కావడం ఎంత నీచం?

ఈ డబ్బుతో, ఎక్కడైనా స్కూళ్లకు ఫర్నీచర్, బ్లాక్ బోర్డ్ వంటి ప్రాథమిక సౌకర్యాల కొరత వుంటే సహాయం చెయ్యాలన్నది కలెక్టర్ ఆలోచన.

ఇంత వరకు బాగానే వుంది; కాని కలెక్టర్ గారు మొదలు పెట్టిన ఈ విద్యానిధిని అక్రమ దండకాలకు ఒక అవకాశంగా వాడుకుంటున్నారు కొందరు అధికారులు. కలెక్టర్ గారి పేరు చెప్పి మరీ వీధులలో పడుతున్నారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గారికి కలెక్టరేట్‌లోని ఒక వున్నతాధికారి అయిదు లక్షల రూపాయల లక్ష్యం నిర్ణయించాడట. దానితో ఇఎస్ గారు జిల్లాలోని బ్రాందీ షాపులన్నింటికి కోటాలు పెట్టారు. క్రింది స్థాయి ఉద్యోగులు దాన్ని అవకాశంగా తీసుకుని బ్రాందీ షాపుల నుంచి వేలకు వేలు ముక్కు పిండి వసూలు చేశారు. తాము దండిన అయిదు లక్షలను కలెక్టర్ గారికి నేరుగా అందించామని, అందువల్ల ఇందులో తమ తప్పు ఏమీ లేదని ఒక ఎక్సైజ్ అధికారి చెప్తున్నారు. ఆయన వివరణలో ఎంత నిజం వుందో మాకైతే తెలియదు.

పిడబ్ల్యూడీ, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ఆర్టీఓ, సేల్స్ టాక్స్ ఉద్యోగులు కూడా పెద్ద ఎత్తున చదువుల పండుగ దండకాలు చేశారు. ఈ మొత్తం లక్షలలోనే వుందని వినికిడి. ఈ దండిన

పాలిటెక్నిక్ చేరగోరు విద్యార్థులకు శుభవార్త!

OC, BCలకు ఫీజు చెల్లింపులో ఇన్‌స్టాల్‌మెంట్ వసతి కలదు

2002 - 2003 విద్యా సంవత్సరమునకు క్రింద పేర్కొనిన ఇంజనీరింగ్ డిప్లామో కోర్సులలో పరిమితమైన సీట్లు కలవు.

కోర్సులు: 1.ఆటోమొబైల్ 2.మెకానికల్ 3.కంప్యూటర్స్ 4.ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ 5.ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్

అర్హత: 10th కంపార్ట్‌మెంట్ లేక ఇన్‌స్టెంట్‌లో పాసైన - NOS పాసైన వారు - CEEP/ Non CEEP వారు కూడా అర్హులే.

ఫీజు: 1) OC, BCలకు రూ. 10,830/- మాత్రమే 2) ST, SCలకు రూ 330/- లు మాత్రమే

అందరికీ హాస్టల్ వసతి కలదు

ఇంటర్ ఒకేషనల్ కోర్సు (IVC)లో రెండవ సంవత్సరము పాలిటెక్నిక్ కోర్సునందు ప్రవేశము గోరు వారు ఎలక్ట్రికల్ (DEEE) బ్రాంచి తప్ప మిగిలిన బ్రాంచిలకు (DECE, DME, DAE, DCME) అడ్మిషన్లు కోరుచున్నవి. ☆ పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు B.Tech., రెండవ సంవత్సరమునకు చేరుటకు కోటాను 10%కి పెంచడమైనది.

ప్రిన్సిపాల్: డా॥ సయ్యద్ అక్రమ్ మొహిద్దీన్

చల్లా అంజిరెడ్డి జనరల్ సెక్రటరీ & కరస్పాండెంట్

అడ్మిషన్లు పొందగోరువారు ఒరిజినల్ సర్టిఫికేట్లతో ప్రిన్సిపాల్ గారిని సంప్రదించగలరు.

అల్ - హుదా పాలిటెక్నిక్

Un-Aided Muslim Minorities Institution

(Recognised by A.I.C.T.E., and Govt. of A.P. G.O.Ms.No:44. Dt: 7.2.94)

అల్ హుదానగర్, హోసన్న చర్చిదగ్గర, చిల్డ్రన్స్ పార్కు రోడ్డు, చింతారెడ్డిపాళెం దగ్గర, నెల్లూరు - 2, Phone: 0861 - 320637, 325786

Wanted Lecturers in the above courses

Qualifications: B.E / B.Tech First Class and MA / M.Sc with First Class for English, Maths, Physics, Chemistry

Applications should reach us on or before 20.8.2002

నలుగురు

* త్రీటౌన్ స్టేషన్‌లో రాజకీయ కాటా కుస్తీ
* లీకో కేసుకు తిలోదకాలు - కలెక్టర్ గారూ - తప్పు చేస్తున్నారు!
* సామాన్యులకు దూరమైపోతున్న బొల్లినేని ఆస్పత్రి



రాష్ట్రపతి అబ్దుల్ కలాంను మొన్న 11తేది ఢిల్లీలో కలిసి అభినందనలు తెలియజేస్తున్న నేదురుమల్లి జనార్దనరెడ్డి, రాజ్యలక్ష్మమ్మ!

డోలేంద్ర

సమ్మతి, అసమ్మతీయులకు మధ్య కాటాకుస్తీకి నెల్లూరు మూడవ టౌన్ పోలీసు స్టేషన్ గోదాగా మారిందని తాజా వినికిడి. ఈ స్టేషన్ ఎస్ఐ మహా గడుసు పిండం. ఎవ్వరికీ కొరుకుడు పడడు. పాత ఎస్పీ శ్రీనివాసరెడ్డి అతడికి ఫుల్ సపోర్ట్; ఆ సాంప్రదాయాన్ని ఇప్పటి ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి కూడా కంటిన్యు చేస్తున్నాడు. దానితో అతడ్ని అక్కడ నుంచి ఎత్తేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించలేదు.

రాజకీయవాదులలో `పోలీస్ స్టేషన్ గబ్బిళాలు' అనే వర్గం ఒకటి వుంటుంది. వీరి కార్యకలాపాలన్నిటికీ ఎర్ర టోపీ నిలయమే కార్యస్థానం. అయితే ఈ ఎస్ఐ - ఆ గబ్బిళాలను స్టేషన్ దరిదాపులకు రానివ్వడు. రాక్షసుడి ప్రాణం మర్రి చెట్ల తొర్రలోని చిలక గొంతులో వున్నట్లు వీరి రాజకీయ బలం అంతా ఎస్ఐతో స్నేహంలోనే ఇమిడి వుంటుంది. తమ చీటీల వ్యాపారం. దొంగ బంగారం కొనుగోలు తదితరాలు సాఫీగా నడవవు. పోలీసులు పట్టుకెళ్లే చిల్లర రౌడీలను ఎవరెంత స్పీడుగా విడిపించుక వస్తారు అనేది దిగువ స్థాయి రాజకీయవాదుల పలుకుబడికి కొలబద్ద, అందులో విఫలమైతే వీరి దగ్గర మనిషి మిగలడు. ఈ రెండు రకాల పనులకు అడ్డంకిగా మారిన ఆ ఎస్ఐ వీరి కంట్లో నలుసువలె సలుపుతూనే వున్నాడు. గతంలో ఇక్కడ దిలీప్‌కుమార్ వంటి వారుండేవారు. అవి వారికి స్వర్ణ యుగాలు. పబ్లిక్‌గా రోడ్డు మీద నిలబడి అందరూ వినేటట్లు సెల్‌ఫోన్‌లో - రేయ్, నీతో పనుంది, ఇక్కడున్నట్లు రావాలి' అని ఆదేశం జారీ చేస్తే - క్షణాల మీద పరుగెట్టుకొంటూ వచ్చి, జీ హుజూర్ అనేవాడు. ఆ ఫోన్ కొట్టిన వాడికి, అతడి చుట్టూ చేరిన బలగానికి భలే వినోద కాలక్షేపం.

చిన్నబజారులో `చర' అనే ఛోటా తెలుగునేత వున్నాడు. రమేష్‌రెడ్డికి రాంబంటు! మంత్రి చంద్రమోహన్‌రెడ్డికి చర తరఫున రమేష్‌రెడ్డి త్రీ టౌన్ స్టేషన్ దురన్యాయం నివేదించాడట. ఇట్లయితే పార్టీ బ్రతకడం కష్టం అని కూడా నిష్మా రపడ్డాడట మంత్రి గారు. ఆ వినతిని అట్టబ్బే ఎస్పీకి బదలీ చేసినట్లున్నాడు. ఈలోగా అసమ్మతీయులకు నెల్లూరు టౌన్‌లో రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్న వై.వి.రామిరెడ్డికి ఆ ఎస్ఐకి లడాయి పడింది. దానితో అసమ్మతీయులు ఎస్ఐ బదలీకి డిఐజి స్థాయికి వెళ్లారు. ఇది తెలిసి మంత్రి ఆ ఎస్ఐను పిలిపించి, `రామిరెడ్డిని ఒక పట్టు పట్టిచూడు, నీకేమీ కాకుండా నేను చూసుకొంటా' అని రహస్యంగా చెవిలో చెప్పాడట. ఆ రహస్యం బట్టబయలైంది. దానితో అసమ్మతీయులందరూ రామిరెడ్డికి భరోసా ఇచ్చారట - నిన్ను ఎస్ఐ ఏమి చేస్తాడో చేయమని చెప్పు, మేము చూసుకుంటాం... అని!

ఒక సాధారణ సబిన్స్‌పెక్టరు నిక్కచ్చిగా వ్యవహరించగలిగితే కొమ్ములు తిరిగిన రాజకీయవాదులు సైతం ఎంతగా, గిలగిల గింజుకోవలసి వస్తున్నదో చూడండి; ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు చదివి వెన్నెముక లేని అమీబియాల వలె మెలికలు తిరిగే అధికారులు ఈ నిజం ఎందుకు గ్రహించరు?

***

ఆత్మకూరు సహకార విద్యుత్ సంస్థ `రీకో'లో లక్షలు విలువ చేసే స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు చోరీ చేసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, రీకో ఛేర్మన్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డిలను రక్షించడానికి జిల్లా యంత్రాంగం వళ్లు వంచి శ్రమ పడుతున్నది. విజిలెన్స్ విభాగం అధికారులు వీరిద్దరి రొయ్యల చెరువులు, పొలాలపై దాడులు జరిపి, చోరీ సొత్తు నంతటినీ పట్టుకున్నారు; కేసు పెట్టారు; అరెస్ట్ చేశారు. వీరి జోలికి వెళ్లవద్దని హైదరాబాదు నుంచి హుకుంలు జారీ అయినా పాత ఎస్పీ శ్రీనివాసరెడ్డి పట్టించుకోలేదు.

అయితే ఇప్పుడీ కేసును నీరు గార్పించేస్తున్నారు. ప్రస్తుత కలెక్టర్ అనంతరాము గారు మరీ మెతక మనిషి. దానితో జిల్లాలో ప్రతి తెలుగునేతా ఆయన వీపు ఎక్కి స్వారీ చేస్తున్నారు. ఈ చోరీ జరిగిన `రీకో' సంస్థకు కలెక్టరే ప్రస్తుత ఛేర్మన్. ఆయనకు ఎక్కడ నుంచి ఏ వత్తిడి వచ్చిందో తెలియదు కాని - పందిళ్లపల్లి సుబ్బారెడ్డికి కేవలం రెండంటే రెండు వేల జరిమానా విధించి కేసు నుంచి విముక్తం చేసేశాడట. కలెక్టర్ గారి మంచితనాన్ని ఇట్లా వాడుకున్నారు తెలుగునేతలు.

పలుకుబడి కల్గిన రాజకీయవేత్తలు ప్రభుత్వ ఆస్తులను చోరీ చేయడమే పెద్ద నేరం; ఆ నేరాన్ని రూపుమాపడానికి ఉన్నతాధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయడం ఇంకా పెద్ద నేరం! కలెక్టర్ గారూ - రాజకీయవాదులంటే ఎందుకు మీకింత భయం? ఐఎఎస్ చదివిన మిమ్మల్ని ఎవరు మాత్రం ఏమి చేయగలరు? ఉన్నత స్థానంలో వుండి మీరే ఇంతగా పలుకుబడులకు లోబడిపోతే - క్రింద స్థాయి సిబ్బందిని రాజకీయవాదులు ఎంతగా హింస పెడతారో అర్థం చేసుకోలేరా?

***

ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య నాయుడు మహా ఉదార వాది. కుడిచేతితో చేసే దానం ఎడమ చేతికి తెలియకుండా చూసుకునే వదాన్యత వుంది ఆయనలో! నెల్లూరు క్యాన్సర్ క్లినిక్‌కు పది లక్షల విరాళం ఇచ్చిన తీరు చూస్తే చాలు - ఆయన తత్వం అర్థం చేసుకోవడానికి, అపారంగా పెరిగి పోయిన తన సంపదలో కొంత భాగం జిల్లావాసుల సంక్షేమానికి వినియోగించాలన్నది ఆయన సంకల్పం. అందుకోసం ఎన్నో విరాళాలు ఇస్తున్నారు., ఆ పంకల్పంలో భాగమే - బొల్లినేని ఆస్పత్రి. నెల్లూరు వంటి చిన్న టౌన్‌లో అంత విస్తృత సౌకర్యాలు కల్గిన వైద్య వసతి కల్పనలోని అంతరార్థం వ్యాపారం కాదు. ఆస్పత్రిలో రోగుల ఫీజులతో బ్రతకవలసిన అగత్యం ఆయనకు లేదు.

అయితే ఆ ఆస్పత్రి నడుస్తున్న తీరు చూస్తే మాత్రం కృష్ణయ్య సంకల్పానుసారం లేదని చెప్పక తప్పదు. సామాన్యులకు చవక ధరలో అధునాతన వైద్యం అందించే లక్ష్యంతో ఏర్పడిన ఆస్పత్రి క్రమ క్రమంగా సామాన్యులకు దూరమై పోతున్నది. అక్కడ వేసే బిల్లులు మద్రాసు అపోలోను తల పిస్తున్నాయన్నది ఒక విచారకర విషయమైతే - పేద రోగులకు సిఎం, పిఎం సహాయ నిధుల నుంచి అందే మొత్తాల లోనూ కోత పెట్టడం మరొక అభ్యంతరకర వ్యవహారం. ఈ రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చే సొమ్ములో ఆరేడు వేల రూపాయల ఖర్చుల క్రింద మినహాయించుకొంటున్నారు. నిరుపేద రోగికి ఆరు వేలు చాలా పెద్ద మొత్తం. కృష్ణయ్య గారికి ఈ విషయం తెలుసో, లేదో మాకు తెలియదు. ఈ తప్పును తక్షణం సవరించడం. ఆస్పత్రిని సామాన్యులకు చేరువగా నిర్వహించడం ఆయన కనీస బాధ్యత.

శిక్షలేని శిక్షణవైపు పయనిస్తున్న డా॥ ఎస్.ఆర్.కె.హైస్కూల్

1. 'నైతిక విద్య' - ఆవశ్యకతపై అవగాహన సదస్సులు.

2. పిల్లలలో సృజనాత్మక శక్తిని వెలికితీసే ఉద్దేశ్యంతో - హిప్నోసిస్ (Possitive Thinking) పిల్లలతో 9.8.2002 నుండి క్లాసులు జరుగుచున్నవి. ఇవి దాదాపు 3 నెలలు (వారానికి ఒక క్లాసు చొప్పున) తల్లిదండ్రులతో కూడా ఒక సదస్సు 10.8.2002తేది జరిగింది. శ్రీ డి.బదరీనారాయణ గారు దీనిని నిర్వహించుచున్నారు.

3. 'శిక్ష - శిక్షణ' ఈ రెండు ఒకదానితో ఒకటి మిళితమైయున్న విధానాన్ని - శిక్షలేని శిక్షణవైపు కొన్ని లింగ్ ద్వారా నిర్వహించుచున్నారు. శిక్ష పూర్తిగాలేని విధానం వైపు ఈ సంస్థ పయనిస్తున్నది. ఈ విషయంలో సైకాలజిస్ట్ ద్వారా 'జ్ఞాపకశక్తి'ని పెంపొందించుటలో డాక్టర్ దయాకర్, ఎంబిబిఎస్., మరికొంత మంది సహాయ సహకారాలతో ఈ సంస్థ పయనిస్తున్నది.

1. J.V.Rao's Talent Test, 2. I.T.D. Com, 3. Viswabharathi Foundation, 4. UNIFIED Council ఈ సంస్థలలోను 'Best Performance School' - 2002 తోపాటు (Best among 10 Schools in the State) Best Participation School - 2002 Award పొందినారు. మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ మరియు జెకె సబ్జెక్టులలో average performance 75% and above ఉండుటచేత 363 మంది విద్యార్థులు పాల్గొని ఈ అవార్డులను పొందినారు.

* ఈ స్కూల్‌లో 10వ తరగతి చదివిన విద్యార్థులు అనేక మంది



P. Krishna Murthy
M.Com.,
Principal / Correspondent

మెడికల్ కాలేజీలలో సీట్లు సంపాదించారు. IIT, Bits (Pilani), REC లాంటి ఉత్తమ ఇంజనీరింగ్ కాలేజీలలో ప్రతి సంవత్సరం సీట్లను పొందుచున్నారు.

1988వ సంవత్సరం నుండి విజయాలకు మారుపేరుగా నిలుస్తోన్న ఈ పాఠశాల మాగుంట లే అవుట్‌లో స్థాపితమై ఉన్నది. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరును పాఠశాలకు పెట్టడం ద్వారా విద్య పట్ల తనకున్న అంకితభావాన్ని ఈ సంస్థ కరస్పాండెంట్ పి.కృష్ణమూర్తి రుజువు చేసుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి ఆదర్శాలకు అనుగుణంగా ఈ పాఠశాలలో విద్యాబోధన సాగుతోంది.

క్రమశిక్షణ అనే పునాదిపై అత్యుత్తమ శిక్షణ ఇవ్వడం ద్వారా అంచెలంచెలుగా ఎదిగి నేడు వందలాది మంది విద్యార్థులతో ఈ పాఠశాల కళకళలాడుతోంది. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల్లో ఈ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు అత్యుత్తమ విజయాలను సాధించారు. 1990 నుంచి 2002వరకు ఈ విద్యా సంస్థకు చెందిన మొత్తం 756మంది విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కాగా వీరిలో 706మంది ప్రథమ శ్రేణి లోనూ, 45మంది ద్వితీయ శ్రేణిలోనూ, ఐదుగురు తృతీయ శ్రేణిలోనూ ఉత్తీర్ణులయ్యారు.

విద్యా బోధనలోనూ వినూత్న పద్ధతులను అవలంభిస్తూ విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దడం ద్వారా పట్టణంలోని విద్యా సంస్థల్లో తలమానికంగా నిలుస్తున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పాఠశాల అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రుల ప్రశంసలందుకుంటోంది. అంకిత భావంతో విద్యాబోధన చేసే సిబ్బందితో ఈ పాఠశాల దినదిన ప్రవర్ధమానంగా అలరారుతోంది.

Smt M.Beulah Grace
B.Sc., B.Ed.
Headmistress

జమీన్‌రైతు చందా

సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800లు
చెక్కు ద్వారా చందా చెల్లించువారు అదనంగా బ్యాంక్ కమీషన్ రూ.40లు కలిపి పంపండి.

సెబాష్ - లింగ్డో!

గుజరాత్ శాసనసభ ఎన్నికల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమీషన్‌ల మధ్య పెద్ద జగడమే జరుగుతున్నది. ఎట్టి పరిస్థితులలోనూ రేపు అక్టోబరు లోపల ఎన్నికలు జరిపించేయాలన్నది బిజెపి నేతల పట్టుదల; ఆ రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులు నెలకొనేవరకు ఎన్నికల సమస్యే లేదన్నది ఎన్నికల సంఘం స్థిర నిర్ణయం; ఈ ప్రతిష్టంభన చిలికి చిలికి గాలివాన వలె మారుతున్నది; రాజ్యాంగ సంక్షోభం స్థాయికి చేరుతున్నది.

చీఫ్ ఎలక్షన్ కమీషనరు లింగ్డో - ఐఎఎస్ శ్రేణులకు మణిపూస వంటి అధికారి. తూర్పు భారతానికి చెందిన అయన, నిజాయితీకి మాత్రమేకాక, నిర్భీతికి కూడా ప్రతీక. టిఎన్.శేషన్ వలె వివాదాలు సృష్టించడం, వాటికి విపరీతమైన ప్రచారం కల్పించడం, పబ్లిక్‌లో రంకెలు పెట్టడం లింగ్డో పద్ధతి కాదు. అయితే రాజకీయ వత్తిడులకు తలవంచకుండా, చట్ట పరిధిని అతిక్రమించకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవడం, వాటిని నిర్భయంగా ఆచరణకు తేవడంలో లింగ్డో - శేషన్‌కు ఎంత మాత్రం తీసిపోడు. ఐఎఎస్ అధికారిగా నలభై ఏళ్ల అనుభవం వుంది అయనకు. పని చేసిన ప్రతిచోటా, నిర్వహించిన ప్రతి పదవీ - రాజకీయాలకు, రాజకీయవాదులకు అతీతంగా వుండేటట్లు చూసేవాడు. దేవగౌడ ప్రధానిగా వున్నప్పుడు ఆయనకు క్యాబినెట్ కార్యదర్శి పదవి ఇవ్వజూపారు. ఐఎఎస్ వర్గానికి అత్యున్నత స్థానం అది. అయితే తనకంటే కొద్ది నెలల సీనియారిటీ కల్గిన సుబ్రహ్మణ్యం అనే మరొక అధికారిని ప్రక్కనపెట్టి తనను ప్రమోట్ చేయడం న్యాయం కాదని, ఆ పదవిని తిరస్కరించారాయన.

అంతటి ఆదర్శప్రాయ వ్యక్తిత్వం కల్గినవాడు కాబట్టే - ఇప్పుడు బిజెపి సర్కారు గొంతులో పచ్చి వెలక్కాయవలె అడ్డం పడుతున్నాడు.

నరేంద్రమోడి ప్రధాన రుత్విక్కుగా గుజరాత్‌లో తాము జరిపించిన మతమారణ హోమపు యజ్ఞఫలాన్ని ఎన్నికల రూపేణా స్వీకరించాలన్నది ఎల్.కె.అద్వానీ పథకం. ఆ మత విద్వేషాల జ్వాలలు చల్లారక ముందే, ఆ నరమేధంలో కుప్పలు పడిన మానవ కళేబరాలు పూర్తిగా కుళ్లిపోక ముందే; మైనారిటీల మానసాలలో ప్రాణభయం రూపుమాయక ముందే - ఎన్నికలు జరిపించగల్గితే అధికారం తమదేనన్న అంచనాతోనే నరేంద్రమోడి శాసనసభను రద్దు చేశారు. అసెంబ్లీ రద్దు అయిన తర్వాత ఎన్నికలు నిలపడం ఎవరి తరమూ కాదన్న ధీమాతో వుండినారు వారింతకాలం.

కాని లింగ్డో పుణ్యాన వారి అంచనాలు తలక్రిందులయ్యాయి; ఆశలు అడియాసలుగా మారేట్లున్నాయి. కొన్నివేల మంది మైనారిటీలు ఇప్పటికీ తమ ఇళ్లు, నివాస ప్రాంతాలు వదిలి శరణార్థి శిబిరాలలో తలదాచుకునే పరిస్థితులలో ఎన్నికల నిర్వహణ సమంజసం కాదనేది ఎన్నికల కమీషన్ అభిప్రాయం. ఒక పర్యాయం అధికారుల బృందాన్ని పంపి అధ్యయనం జరిపి, ఆ నిర్ణయానికి వచ్చింది ఎన్నికల కమీషన్. దానిపై కేంద్రం వత్తిడి చేయడంతో మరొకసారి తానే స్వయంగా పర్యటన జరిపాడు లింగ్డో. ఆయనకు ఎదురైన దృశ్యాలూ - అవే! గుజరాత్ ఇప్పుడున్న పరిస్థితులలో నిష్పాక్షిక, స్వేచ్ఛా ఎన్నికలు సాధ్యం కాదన్న అభిప్రాయంలో మార్పు కలుగలేదు.

దానితో కేంద్ర మంత్రులందరూ లింగ్డోపై విరుచుకపడుతున్నారు. ప్రమోద్ మహాజన్, అరుణ్‌జెట్లి, విజయ్‌మల్‌హోత్రా

జమీన్‌రైతు

వంటి బిజెపి నేతల తోపాటు - సాక్షాత్తు ఉపప్రధాని ఎల్.కె.అద్వాని కూడా ఎన్నికల కమీషనర్‌ను బెదరిస్తున్నారు; భయపెట్టి చూస్తున్నారు. గుజరాత్‌లో సత్వర ఎన్నికలు జరిపించకపోతే పరిణామాలు తీవ్రంగా వుంటాయని హెచ్చరికలు చేస్తున్నారు.

రాజ్యాంగబద్ధమైన ఒక సంస్థను రాజకీయవాదులు ఇట్లా బ్లాక్ మెయిల్ చేయ ప్రయత్నించడం అత్యంత ప్రమాదకర పరిణామం. గుజరాత్ ముస్లింలను హతమార్చిన తీరులోనే, ఎన్నికల కమీషన్‌పై సైతం దాడిచేయగలమనుకొంటున్నారు వారు.

ఈ విపత్కర రాజకీయ పరిస్థితులలో లింగ్డోపంటి అధికారి ఆ స్థానంలో వుండడం - మన రాజ్యాంగం చేసుకున్న అదృష్టం. ఆ స్థానంలో మరెవ్వరువుండినా ఈ పాటికి ఈ బెదరింపులకు భయపడి ఎన్నికల తేదీలు ప్రకటించేసే వారు.

అసెంబ్లీ రద్దు తర్వాత ఆరు నెలల లోపల ఎన్నికలు జరపకుంటే రాష్ట్రపతి పాలన విధింపు తప్పనిసరి అవుతుంది. నరేంద్ర మోడి చేతిలో నుంచి పెత్తనం జారిపోతే - ఎన్నికలలో తమ గెలుపు అసాధ్యమన్న సంగతి బిజెపి నేతలందరికీ తెలుసు. అందువల్లే వారిలో అంతటి ఆరాటం, ఆతృత. కాని ఒక రాజకీయ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసం రాజ్యాంగబద్ధ సంస్థల స్వేచ్ఛను హరించ చూడడం ప్రజాస్వామ్యానికే హాని చేయడమౌతుంది. వీరి కుట్రను భగ్నం చేయడానికి లింగ్డో వంటి అధికారులు చేసే సాహసోపేత ప్రయత్నాలకు ప్రజాస్వామ్యవాదులందరూ అండగా వుండాలి.

జమీన్‌రైతు
15-8-1952
పేజీలు : 8 వెల: 0-2-0

ఐదేండ్ల స్వరాజ్యం

రెండు శతాబ్దాల పర పాలనము నుండి అనేక సత్యాగ్రహ పోరాటాలు - అసేంఖ్యాక స్వతంత్ర యోధుల ఆత్మార్పణల అనంతరం, భారత దేశం స్వాతంత్రం పొంది నేటికి ఐదేళ్లు నిండి ఆరవ సంవత్సరం వస్తుంది. గత ఐదేండ్ల కాలములోను, మత కలహాలు - అంతఃకలహాలు - దేశద్రోహుల కుట్రలు వగైరా అనేక బాలారిష్టములను స్వతంత్ర భారత ప్రభుత్వం జయప్రదముగ అధిగమించి, తొలిపారిగా సవభారత రాజ్యాంగం కింద, ప్రపంచంలో యింతకు ముందే దేశములోను, యెన్నడూ కనివినీ ఎరుగని ఘనమైన ప్రజాస్వామిక ఎన్నికలు జరుపుకొని, ప్రజా ప్రభుత్వమును నెలకొల్పుకొని, బహుళ ప్రజా రంగములలో బహు విధంగా పురోగమిస్తున్నది దేశం, కాంగ్రెస్ వేగ్రా నాయకత్వాన.

-జ. రై సంపాదకీయం నుంచి

బర్రె కడుపున ఆవు దూడ

2తేది గూడూరు తాలూకా గునపాడులో ఆశ్చర్యకరమైన సంఘటనొకటి జరిగింది. గునపాడు యాదవ పాళెంలో ఒక బర్రె ఆవు దూడను ఈనింది. కాని ఆ దూడ మగదైంది, ఆడదైంది తెలియడం లేదు. ఈ వింత వైపరీత్యాన్నిప్రజలు తండోప తండాలుగా వచ్చి చూచి పోతున్నారు.

-బ.వి.

పల్లెటూళ్లు
త్రాగుడు విష ఫలితం

మద్య నిషేధ చట్టం విజయవంతమౌతున్నదని గాని, దానివల్ల పేదవారు ఆర్థికంగా బాగుపడ్డారని గాని, త్రాగేవారి సంఖ్య తగ్గిందని గాని ఎవరైనా చెప్తే, అది కేవలం వాస్తవిక ధృక్పథంలేని అభిప్రాయమని, నేడు పల్లెలలో ప్రబలివున్న త్రాగుడును గమనిస్తే బోధపడుతుంది.

50 శాతం ఏళ్లే క్రితం కీ

ఇదివరలో ఎక్కడో ఒకటి రెండు చోట్ల అమ్ముతుండిన సారాయి, ఈనాడు ప్రతి గ్రామంలో అనేక చోట్ల తయారు చేయబడు తున్నది. ఆ ఉత్పత్తిలో గూడా ఏ పదార్థాలు వేస్తున్నారో ఏమో గాని, ఎంతోమంది, అదిత్రాగి, రోగాలకు గురై, అకాల మరణాలకు గూడా లోనౌతున్నారంటే అతిశయోక్తి గాదు.

మద్య నిషేధ విషయంలో అంత పట్టుదల చూపిన రాజాజీ, దీనిని సక్రమంగా అమలు జరుపుటలో తగిన చర్యలు తీసుకోకుండడం విచారకరం.

పల్లెలలో త్రాగుడు వల్ల పాటక జనంలో సుఖ జీవనం అలవడి, వ్యవసాయ కార్యకలాపాలు కుంటుబడుతుంది.

తరువ 10వ పేజీలో

జనవాణి

ఈ ఇంజనీర్లను కట్టేసి కొట్టాలి

పూట గడవక చిన్న చిల్లర దొంగతనం చేసిన వ్యక్తులను పోలీసులు నడిరోడ్డుపై కొట్టుకుంటూ తీసుకెళ్తుంటారు. నెల్లూరులో ఇరవైలక్షలకు పైగా వెచ్చించి వేసిన సిమెంటురోడ్లకు సిమెంటుకు బదులుగా బూడిదతో వేసినట్లు మునిసిపల్ మంత్రి, ముఖ్యమంత్రి సాంకేతిక సలహాదారు, మునిసిపల్ చీఫ్ ఇంజనీర్ నిర్ధారించారు. కాని దీనికి బాధ్యులైన కాంట్రాక్టర్లు, ఇంజనీర్లపై ఇంతవరకు చర్యలు లేవు. వేలాది రూపాయలు ప్రభుత్వ జీతంగా తీసుకొంటూ బూడిదతో రోడ్లు వేస్తున్నా చూస్తూ ఊరుకున్న మునిసిపల్ ఇంజనీర్లను వూరికే వదలకూడదు. నడిరోడ్లో కొట్టిసి కొడితే ప్రజాస్వామ్య వ్యవస్థలో వేళ్లూనుకుంటున్న అవినీతికి ఫుల్‌స్టాప్ పడుతుంది. లేకుంటే ప్రజాస్వామ్య వ్యవస్థనే రకరకాల ప్రభుత్వ ఉద్యోగుల రూపాల్లో వున్న అవినీతి పురుగులు తొలచి పారేస్తాయి.

చెన్నై నలుబోలు పద్మజ.

మునిసిపల్ కమీషనర్ బదిలీ దారుణం

నెల్లూరు మునిసిపల్ కమీషనర్ సోమిరెడ్డిని తెలుగు నేతలు పనికట్టుకొని బదిలీ చేయించడం దారుణం. సోమిరెడ్డికి కాస్త నోరెక్కువే కాని నిజాయితీ పరుడైన అధికారి. నిజాయితీ పరులకు నోరుకూడా లేకుంటే ఎలా బతకగలరు. తమ ప్రైవేట్ చెత్త, మంచినీటి ట్యాంకర్లకు అడ్డు తగులు తున్నాడని మునిసిపల్ కౌన్సిలర్లు ఆయనపై కారాలు మిరియాలు నూరే వారు. కాని కమీషనర్ తీసుకున్న కఠిన నిర్ణయం మునిసిపల్ ఖజానాలో 50లక్షలు మిగిల్చింది. నాలుగు కోట్ల మునిసిపల్ అప్పును తీర్చి, కాంట్రాక్టర్లకు నాయకుల సిఫార్సు మీద కాక సీనియారిటీ ప్రకారం బిల్లులు చెల్లించడం సోమిరెడ్డికే చెల్లింది. నెల్లూరు ప్రధాన వీధుల్లో అర్ధరాత్రే పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం, ఫిర్యాదులకు వెంటనే స్పందించడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరిగింది. సోమిరెడ్డి వంటి అధికారి మరొకరు నెల్లూరు మునిసిపల్ కమీషనర్‌గా రాడనే చెప్పాలి.

నెల్లూరు టి.వి. నారాయణ

చదువుల పండుగ శుద్ధ దండగ!

చిత్రశుద్ధిలేని ఏ కార్యక్రమం సత్ఫలితాల నివ్వదు. చదువుల పండుగ కార్య

తరువ 10వ పేజీలో



అర్బన్ బ్యాంక్ 'గతి' ఏమిటో?


కోట్లాది రూపాయల ప్రజల డిపాజిట్లున్న ది నెల్లూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో పలు అవకతవకలు జరుగుతున్నాయి. వీటి మూలంగా అన్ని అర్బన్ బ్యాంకుల మాదిరి నెల్లూరు అర్బన్ బ్యాంక్ కూడా సంక్షోభంలో పడే అవకాశాలున్నాయి.

పేరుకుపోయిన 10కోట్ల బకాయిలు

ఈ బ్యాంకు నుంచి షేరుహోల్డర్లు అప్పుగా తీసుకొన్న 10కోట్ల రూపాయల మొత్తాన్ని తిరిగి కట్టక పోయినా అడిగే దిక్కు లేకపోవడంతో డిపాజిట్‌దారులు కట్టిన డబ్బుకు దేవుడే దిక్కులా వుంది. కోట్లాది రూపాయల వ్యాపార కార్యకలాపాలు జరిగే ఈ బ్యాంకుకు కార్యదర్శిగా కో అపరేటివ్ సబ్ రిజిస్టార్ హోదాలో వుండే వ్యక్తి వుండాలి. కాని గత రెండేళ్లుగా బ్యాంకుకు కార్యదర్శి లేడు. బ్యాంక్ ఉద్యోగుల్లో ఒకరు నామ్‌కే వాస్తే కార్యదర్శిగా వున్నారు. సేల్ ఆఫీసర్ ఈ మధ్యే వస్తున్నారు. ఎప్పుడూ వుండాల్సిన ఆడిటర్ కూడా అప్పుడప్పుడొస్తుంటాడు. సిపిఐ పార్టీ ఆధీనంలో వుండే ఈ అర్బన్ బ్యాంక్‌లో పాలక వర్గంలోని పాత కాపులే వుంటూ, కొత్తవాళ్లకు ఛాన్స్ రాకుండా మళ్లీ ఎన్నికవుతూ పలు అవకతవకలకు కారకులవుతున్నారు.

అర్బన్ బ్యాంక్‌లో నూటయాభై రూపాయలు కట్టి సభ్యత్వం కోరుతూ అప్పుకు దరఖాస్తు చేయాలి. నెల్లూరు అర్బన్ ఏరియాలో ఇల్లు, ఖాళీస్థలాలు కల్గివుంటే ఆస్తి పత్రాలు పెట్టిన ఈ వ్యక్తులకు 35నెలల్లో చెల్లించేలా 25వేలు, 60నెలల్లో చెల్లించేలా 50వేలు, ఏడేళ్లలో చెల్లించేట్లు లక్షనుంచి రెండు లక్షలు రుణాలిచ్చి సభ్యత్వమిస్తారు. ఈ విధంగా ఇచ్చిన బకాయిల్లో వాయిదాలు మీరిన బకాయిలు 10కోట్ల పైనున్నాయి. అప్పులను ఫిక్స్‌డ్, రిక

కొరవ 11వ పేజీలో



నెల్లూరు గౌతమ్‌నగర్‌లో రోడ్డురోలర్ తోలుతూ రోడ్డు నిర్మాణపు పనిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. కౌన్సిలర్ బాలసుధాకర్, వైస్‌ఛైర్మన్ సందానిబాషా ప్రక్కన వున్నారు

'పారా'లో అవినీతి పారా హుషార్

వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా వున్న పారామెడికల్‌పోస్టుల భర్తీకి నిర్వహించిన పోటి పరీక్షలో అవినీతి అక్రమాలు జరగకుండా కలెక్టర్ అనంతరాము తనవంతు కృషిచేసినా, ఆయనకు తెలియకుండానే సవాలక్ష అక్రమాలు చోటుచేసుకున్నాయి. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా వున్న 180పైగా ల్యాబ్ టెక్నీషియన్స్, హెల్త్‌అసిస్టెంట్స్, ఫార్మాసిస్టుల పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించింది మొదలు ఉద్యోగాలిప్పిస్తామని దళారులు బయలుదేరారు. ఈ వ్యవహారంలో జాయింట్ కలెక్టర్ పేషి, వైద్య ఆరోగ్య శాఖాధికారి సహాయకుల పేర్లు వినిపించడంతో కలెక్టర్ వారిని పరీక్షల బాధ్యతలనుంచి తప్పించారు. గతంలో నల్గొండలో పార్లమెంట్ ఎన్నికలను పెద్ద బ్యాలెట్‌తో సమర్థవంతంగా నిర్వహించిన డిఆర్‌డిఏ పిడి జగన్మోహన్‌కు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ పరీక్షల నిర్వహణా కేంద్రం నారాయణ మెడికల్ కాలేజిలో పట్టణంలో ఈ కోర్సులకు శిక్షణ ఇచ్చిన సంస్థలు తమ విద్యార్థుల నెంబర్లు వరుసగా వచ్చేటట్లు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకొన్న జగన్మోహన్ కలెక్టర్ అనుమతి పొంది జంబ్లింగ్ పద్ధతిలో నెంబర్లు వచ్చేలా ఏర్పాటు చేశారు. కాని ఆయన రూమ్‌నెంబరు 13ను ఈ జంబ్లింగ్ సిస్టం నుంచి ఎందుకు మినహాయించారో అర్థం కావడం లేదు. ఈ రూమ్‌లోని విద్యార్థులంతా 75ప్రశ్నలకు అందరూ ఒకే విధంగా జవాబు వ్రాశారని తెలుస్తోంది. ఆన్సర్ షీట్‌లను చూస్తే ఈ వ్యవహారం తెలిసిపోతుంది. జిల్లా కలెక్టర్ ఈ పరీక్షా కేంద్రంలో కొన్నిలోటు పాట్లను ప్రత్యక్షంగా గమనించి సరిదిద్దేందుకు తనవంతు కృషి చేశారు. పరీక్షలయ్యాక పరిస్థితుల్లో మళ్లీ మార్పు, చేర్పులు సంభవించాయి. పేపర్ కరెక్షన్, తుది జాబితా తయారీ వ్యవహారంలో మిగతా జిల్లాల మాదిరి మంత్రి సోమిరెడ్డి జోక్యం చేసుకొని కొన్ని కొన్నిపేర్లు ఇచ్చారని పరీక్ష వ్రాసిన విద్యార్థులు చెబుతున్నారు. మంత్రి పిఎస్ వేమయ్య అన్ని సహాయాలు చేస్తానని హామీ యిచ్చి పోస్టుకు రెండు లక్షలమేర వసూలు చేసిన వారి పేర్లంతా బుధవారం ప్రకటించిన ఫలితాల లిస్ట్‌లో చేటుచేసుకున్నాయట. ఈ వ్యవహారంలో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ ఏడిపై పెద్ద స్థాయిలో తెచ్చిన వత్తిడులకు ఆయన తలవంచక తప్పలేదంటున్నారు. హెల్త్‌అసిస్టెంట్ పోస్టుల భర్తీలో పురుష అభ్యర్థుల ఫలితాలు ఆపడంతో ఇప్పటికే దళారులకు లక్షలాది రూపాయలు ఇచ్చిన వారు ఫలితాలు ప్రకటించిన కొద్దిసేపటికి కలెక్టరేట్ వద్ద పెద్ద అలజడి సృష్టించారు. పారదర్శకత, అవినీతి అక్రమాలకు దూరమంటూనే పారామెడికల్ పోస్టులు అమ్ముడై పోయాయి. నిజాయితీగా చదువుకొని పరీక్ష వ్రాసిన వారికి మరోసారి మనోవేదనను మిగిల్చాయి.

రాత పరీక్షలో ఏమిటీ మతలబు?

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి

జిల్లాలో అన్ని స్థాయిల్లో వున్న నాయకుల సహకారంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండాకృషి చేస్తానని రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి చెప్పారు. 14తేది ఇందిరాభవన్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వ్యాపార రంగంలో వున్న నన్ను ఎమ్మెల్యే బ్రదర్స్ వివేకానందరెడ్డి, రామనారాయణరెడ్డి రాజకీయాల్లోకి తెచ్చారు. గతంలో డిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి, ప్రస్తుతం డిసిసి ఉపాధ్యక్షునిగా చేశారు. సిఎల్పీ నాయకుడు రాజశేఖరరెడ్డికి వీరు చెప్పడం వల్ల నన్ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కూడా నియమించారు. ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ జిల్లాలో యూత్ కాంగ్రెస్‌ను కొత్త పుంతలు తొక్కిస్తానన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిబాబుయాదవ్, కౌన్సిలర్ బాలసుధాకర్, యేసునాయుడు తదితరులు పాల్గొన్నారు.

మత్తు ఇంజెక్షన్‌లలో యువత

అత్యవసర సమయాల్లో డాక్టర్ల సలహా మేరకు వాడాల్సిన మందులు, ప్రిస్క్రిప్షన్ పాడు లేకుండా మందుల షాపుల వాళ్లు లాభాల నాశించి ఇస్తుండడంతో వీటికి బానిసలైన వ్యక్తులు ప్రాణాలు కోల్పోతున్నారు. నెల్లూరు పట్టణంలో గత వారంలో ఈ వ్యసనానికి ఇద్దరు బలైపోయారు. పెతిడ్రిన్, మార్ఫిన్, కమోలిన్, ఫోర్టుఫిన్ వంటి మత్తు ఇంజక్షన్లు అన్ని మందుల షాపులలో విక్రయించ కూడదు. డ్రగ్ ఇన్స్‌పెక్టర్ అనుమతి పొందిన కొన్ని మందుల షాపుల్లో అమ్మాలి. కాని ప్రతి మందులషాపులో వీటిని డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయిస్తున్నా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ పట్టించుకోవడంలేదు.రిక్షా పుల్లర్ల మొదలు విద్యార్థులు, ఉద్యోగస్తులు, మేధావులు పలువురు ఈ ఇంజక్షన్లకు బానిసలైపోయి వున్నారు. క్వార్టర్ మద్యం బాటిల్ 40రూపాయలు పెట్టికొని తాగేకంటే, 15రూపాయలకు కాంపోజ్ ఇంజక్షన్‌ను కొని వేసుకొంటే ఊహాలోకాల్లో విహరించ వచ్చని పలువురు ఈ కొత్త అలవాటుకు మళ్లుకొన్నారు. చిన్నపిల్లల పార్కు, రైల్వే స్టేషన్, సినిమా హాళ్లవద్ద ఇటువంటి వ్యక్తులు మత్తు ఇంజెక్షన్‌లు వేసుకొని పడిపోయి వుంటున్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో ఒక వ్యక్తి మృతిచెంది వుండడం చూసిన పోలీసులు అతని జేబుల్లో వెతగ్గా సిరంజి, పెతిడ్రిన్, కాంపోజ్ ఇంజక్షన్లుదొరికాయి. నెల్లూరులో చదువుకొంటున్న కడపకు చెందిన జనార్థన్ రాజు అనే విద్యార్థి తన స్వంతఊరికి పోతూ ఆర్టీసి బస్సులో చనిపోయాడు. అతను భుజానికి తగిలించుకొని వుండిన సంచిలో మత్తుఇంజక్షన్లు, సిరంజీలు చూసిన పోలీసులు ఆశ్చర్యపోయారు. ఆర్థిక, మానసిక, వ్యక్తిగత బాధలు మరచిపోను పలువురు ఈ మత్తుఇంజక్షన్లకు బానిసలవుతున్నారు. నెల్లూరులో ఏళ్ల

కొరవ 11వ పేజీలో

నెల్లూరుసంగతులు



సంస్మరణ

మా అభివృద్ధికి కారకులు, మా తండ్రి

గున్నంరెడ్డి సుందర రామిరెడ్డి గారు

పరమపదించి 17.8.2002తేదికి పదమూడు సంవత్సరాలు పూర్తవుతాయి.

పదమూడవ వర్థంతి సందర్భంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

కుమారులు - కోడళ్లు: డా॥ జి. కొండారెడ్డి, BDS - పద్మావతీమ్మ

జి. రఘురామిరెడ్డి - శ్రీనివాసమ్మ

మనుమలు, మనుమరాండ్రు: జి. హరికిషోర్‌రెడ్డి - పద్మ; జి. కృష్ణకిషోర్‌రెడ్డి (USA)

President - Single Window, Duvvuru

డా॥ మదన్‌మోహన్‌రెడ్డి, MDS - డా॥ దివ్యారెడ్డి, MDS; డా॥ ఇ. ప్రసాద్‌రెడ్డి, MDS - మమత

Apollo Hospital, Chennai



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ఎవడీ ముసలి కీచకుడు

ఉద్యోగినుల్లో భయం - భయం

కాటికి కాళ్లు చాపుకున్న ఒక శిక్షణా సంస్థ అధికారి కామదాహంతో అల్లాడి పోతున్నాడు. తమ సంస్థలో శిక్షణ కోసం వచ్చే మహిళా ఉద్యోగినులను లైంగికపరమైన వేధింపులకు గురిచేస్తున్నాడట. మారిన పరిస్థితులకు అనుగుణంగా పనితీరును మెరుగుపర్చుకొనేందుకు శిక్షణకు వెళ్తున్న ప్రభుత్వ ఉద్యోగినుల పట్ల ఈ శిక్షణా కేంద్రం అధికారి కీచకునిగా మారడంవల్ల వారి మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. పరిపాలనాపరంగా వస్తున్న మార్పు చేర్పుల ప్రక్రియలో ఎప్పటికప్పుడు ఉద్యోగులకు శిక్షణయిచ్చి వారి సేవలను సరికొత్తగా వినియోగించుకోవాలన్న ధ్యేయంతో హైదరాబాద్‌లో మానవవనరుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్ర స్థాయిలో కొందరు అధికారులను ఎంపిక చేసి వారికి శిక్షణ యిచ్చి జిల్లాలకు పంపుతున్నారు. వీరు ప్రతి రెండు వారాలకు ఒక్కోశాఖలో ఒక బ్యాచ్ ఉద్యోగులకు ఐదురోజులపాటు శిక్షణ ఇస్తారు. నెల్లూరులో ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు అయ్యప్పగుడి ప్రాంతంలో ఒక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటుచేసి మాజీ జిల్లా రెవిన్యూ అధికారి గోళ్ల నారాయణను ఇన్ ఛార్జ్‌గా నియమించింది. నారాయణకు 70ఏళ్లు పైబడినా ఈ ముసలి ఆకతాయి రోడ్ సైడ్ రోమియోలా మారాడు. శిక్షణ నిమిత్తం ఇక్కడకు వచ్చిన మహిళా ఉద్యోగినులను

తొలి పేజీలో

పని చెయ్యండి - పేరు తెండి

జిల్లావార్తలు

రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గాల్లో కొత్తగా నియమితులైన కార్యకర్తలు ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసి, తమతో పాటు పార్టీకి మంచి పేరు తేవాలని మాజీ ముఖ్యమంత్రి, నరసారావుపేట ఎమ్పీ నేదురుమల్లి జనార్ధన రెడ్డి పిలుపు నిచ్చారు.. 15తేది ఇందిరా భవన్‌లో జరిగిన జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్యం, దేశాభి వృద్ధి కోసం ప్రాణాలర్పించిన నేతలు సారధ్యం వహించిన పార్టీ. పనికి ఆహారపధకం, కాంట్రాక్టర్లనుంచి మామూళ్లు దండుకోవడం కోసం పుట్టిన పార్టీ కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలన చేస్తున్నట్లు కనుపించడం లేదు. గుజరాత్‌లో మైనార్టీలను మట్టుబెట్టి వారి సమాధులమీద హైందవ నినాదంతో మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్నారు. బిజెపి నేతలకు అధికార కాంక్ష తప్ప ప్రజా సంక్షేమం పట్టదు. దేశంలోని 1800 పెట్రోల్ బంకులు సిగ్గు లేకుండా అమ్ముకొన్నారు. జర్నలిస్ట్ శివానీ భట్నాగర్‌ను ఒక ఐపిఎస్ అధికారి హత్య చేయిస్తే దాన్ని గూర్చి ప్రధాని,

తొలి 12వ పేజీలో

సానుల వేటలో ఎస్‌ఐ గారు

దర్యాప్తునకు ఎస్పీ ఆదేశం

అసలే ఆయన పోలీసు సబ్ ఇన్స్‌పెక్టర్, దానికి తోడు పీకల దాగా మద్యం సేవించాడు. అంతే ఆయన చేష్టలకు అడ్డుఆపు లేకుండా పోయింది. 8తేది అర్ధరాత్రి గూడూరులోని గమళ్ల పాళెంలో ఇళ్ల తలుపులు తట్టి గందరగోళం సృష్టించారు. ఇదేమిటయ్యా అని ప్రశ్నించిన వారిని తాను వెంకటగిరి ఎస్‌ఐనని దిక్కున్న చోట చెప్పుకోమని వీరంగం చేశాడు. వెంకటగిరి ఎస్‌ఐ శ్రీనివాసన్ ఎప్పటి నుంచో గూడూరులోని వ్యభిచార గృహాలకు వెళ్లి నిషా, ఖుషీల్లో మునిగి తేలడం అలవాటు. గమళ్ల పాళెంలో సరసమ్మ అనే వ్యభిచారిణి గృహానికి వాకాడు ఎస్‌ఐ, గూడూరు రైల్వే ఎస్‌ఐలతో కలసి వెళ్లేవాడట. ఆ తలపులు మదిలో మళ్లీ పురివిప్పడంతో 8తేది ఈ ప్రాంతంలో 12/137 ఇంటి నెంబరులో నివసిస్తున్న వారింటికి వచ్చి తలుపులు తట్టి సరసమ్మ కావాలని గొడవ చేశాడట. బాబూ అలాంటి వారు ఎవరూలేరని ఇంటి యజమానులు చెబుతున్నా వినకుండా వందల రూపాయల నోట్ల కట్ట తీసి విసిరికొట్టాడట. ఈ గొడవకు లేచిన చుట్టుప్రక్కల ప్రాంతీయులు దేహశుద్ధి చేయడానికి ప్రయత్నించగా ఎస్‌ఐ పరారయ్యాడు. జిల్లా పోలీసు శాఖలో వ్యభిచార గృహాల్లోనే కాపురముండే ఎస్‌ఐ, డిఎస్పీ, సిసిలు పలువురున్నారు. గూడూరు గొడవ వ్యవహారమై విచారణకు ఆదేశించినట్లు ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి జమీన్‌రైతుకు చెప్పారు.

వుంచుకోవచ్చన్నారు. జిల్లాలో తరచూ క్షామానికి గురవుతున్న 35 మండలాల్లో నూరుకోట్ల అంచనా వ్యయంతో వెలుగు పథకం ప్రారంభించాం. పేద బలహీన, బడుగు వర్గాల వారి దారిద్ర్యాన్ని రూపుమాపి అభ్యుదయ పథంలో పయనించేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గోల్డన్ క్వాడ్రిలాటరల్ పథకం క్రింద చేపట్టిన జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా జిల్లాలో 1011 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి. పెన్నానదిపై 149కోట్ల రూపాయలతో రెండవ బ్రిడ్జి రూపు దిద్దుకుంటూందన్నారు. జిల్లాలో పనికి ఆహార పథకం పనులు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని 20,735 పనులు ప్రారంభించి, 18,170 పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ పథకం అవకతవకలపై 110 కేసులు నమోదు చేసి అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. నెల్లూరు తూర్పు భాగం ప్రాంతీయులకు పెన్నా నీటిని సరఫరా చేసేందుకు 7కోట్ల 90లక్షలు హడ్కో నిధులు వెచ్చించి చేపట్టే పని త్వరలో ప్రారంభమవుతుందన్నారు. పెరేడ్‌లో కలెక్టర్ అనంతరాము ఎస్పీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఎమ్పీ ఉక్కాల రాజేశ్వరమ్మ, జడ్పీ ఛేర్మన్ చెంచలబాబు, ఎమ్మెల్యే పరసారత్నం, ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, వైటి. నాయుడు తదితరులు పాల్గొన్నారు. అసమ్మతి పంచకం ఎమ్మెల్యేలెవ్వరూ జండా ఉత్సవంలో పాల్గొనలేదు.

జిల్లా అభివృద్ధిపథాన పరుగులు తీస్తోంది

జిల్లా అభివృద్ధిపథాన పరుగులు తీస్తోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. 56వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకం ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, ఆరు పేజీల్లో ముద్రించి ఇచ్చిన అభివృద్ధి పనులను వివరాలు మంత్రి తన స్క్రిప్ట్‌లో చదివి వినిపించారు. సోమశిల ప్రాజెక్ట్ కోసం ఇంత వరకు 379 కోట్లు ఖర్చు పెట్టాం. ఈ యేడాది ఫాస్ట్‌ట్రాక్ పథకంలో 83కోట్లు మంజూరయ్యాయి. 2003 సంవత్సరం జూన్ వాటికి ప్రాజెక్ట్‌లో పూర్తి సామర్థ్యంతో నీళ్లు నిల్వ

కృతజ్ఞతాభివందనములు



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి
ఎమ్మీ, నరసారావుపేట



శ్రీ సి.వి.శేషారెడ్డి
డిసిసి అధ్యక్షులు




శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి
శాసనసభ్యురాలు, వెంకటగిరి



శ్రీ చేవూరు దేవకుమార్‌రెడ్డి
ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా
నియమింపబడిన శుభసందర్భంగా నా నియామకానికి కృషి చేసిన
శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి,
శ్రీ చేవూరు దేవకుమార్‌రెడ్డి గారికి, శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారికి,
శ్రీ సి.వి.శేషారెడ్డి గారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు
తెలుపుతున్నాను.



బెజవాడ గోవిందరెడ్డి B.Com., B.L.
ప్రధాన కార్యదర్శి
నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ

నెల్లూరు వుబ్బళ్లు

అక్రమ ర్యాంకులపై ఆర్డేడి విచారణ

తమ వ్యాపారాభివృద్ధి కోసం ప్రైవేటు స్కూళ్లు- లంచాల ఆమేధ్యం కోసం విద్యాశాఖాధికారులు కుమ్మక్కై ఈ యేడాది సెవెన్త్ ర్యాంకులను అమ్ముకొన్న విషయం పాఠకులకు విదితమే. ఈ అక్రమ ర్యాంకుల వ్యవహారాన్ని 'జమీన్‌రైతు' బట్టబయలు చేయగా జిల్లా కలెక్టర్ అనంతరాము లేటుగా స్పందించి విచారణకు ఆదేశించారు. విచారణాధికారి, సెవెన్త్‌క్లాస్ మార్కుల లిస్టుల ట్యాబులేషన్‌లో లెక్కలేనన్ని కొట్టివేతలు, దిద్దుళ్లు కనిపించడంతో ఈ అవకతవకలకు పాల్పడిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రభుచరణ్ దాస్‌ను బాధ్యుడ్ని చేస్తూ నివేదిక సమర్పించడంతో కలెక్టర్ ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ వ్యవహారంపై ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతో, విచారణ జరపమని గుంటూరు రీజినల్ జాయింట్ డైరక్టర్ అమరప్రసాద్‌ను ఆదేశించింది. 20తేది ఈ విషయమై పరిశీలనకు ఆర్డేడి నెల్లూరు వస్తున్నారు. ఆయన మార్కుల లిస్టుల ట్యాబులేషన్ చూస్తే అన్ని వ్యవహారాలు బయటపడతాయి. వేరే ఎవరూ ఆయనకు ఈ విషయమై ప్రత్యేకంగా వివరించ నక్కరలేదనుకొంటాం. అమర ప్రసాద్ వత్తిడులకు లొంగకుండా ఈ విచారణ పూర్తి చేస్తేనే విద్యాశాఖ పరువు నిలబడుతుంది.

కొత్త సినిమా దడబడలు

జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా కొత్తగా బాధ్యతలు తీసుకొన్న గిరీష్ ప్రకటనలతో, జడ్పీ యాజమాన్యంలో పని చేసేవచ్చే వుద్యోగులంతా హడలిపోతున్నారు. ఆగష్టు నెలాఖరుకల్లా ఎమ్మార్వోలు, మండల కార్యాలయ సిబ్బంది తాము పని చేసే హెడ్ క్వార్టర్స్‌లో నివాసాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఇళ్ల అడ్రస్సులు, ఫోన్ నెంబర్ల వివరాలను జడ్పీ ఆఫీసులో అందజేయాలన్నారు. ఈ వివరాలను అందజేయని వారిపై కూడా చర్యలు తప్పవంటున్నారు. జడ్పీ కార్యాలయానికి ఆలస్యంగా వచ్చే వారిపై చర్యలు తప్పవనంతో వుద్యోగులంతా కారాలు, మిరియాలు నూరుతున్నారు. చెప్పినట్లుగా సినిమా తన ఆదేశాలు అమలు పరిస్తే మండల పరిషత్ కార్యాలయాలకు పనుల మీద వెళ్లిన ప్రజలు సంతోషిస్తారు.

ఉత్తమ సేవలందించనిదెవరు?

స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ శాఖల్లో కష్టపడి పనిచేసే వుద్యోగులకు పేరేడ్ గ్రౌండ్‌లో మంత్రో, జిల్లాకలెక్టరో ప్రశంసాపత్రాలు ఇవ్వడం ఆనవాయితీగా జరుగుతుంది. కాని గత రెండేళ్లుగా ఈ పత్రాలు ఇస్తున్న వుద్యోగుల సంఖ్య పెరిగి పోతూంది. ఈ యేడాది అన్ని ప్రభుత్వ శాఖలనుంచి 302మందిని ఉత్తమ అధికారులుగా ప్రకటించి వీరికి పత్రాలందించే సరికి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డికి శోష వచ్చింది. జిల్లాకలెక్టర్ పేషిలో పనిచేసే వాళ్లందరికి ఉత్తమ సేవా పత్రాలిచ్చారు. రెవిన్యూశాఖలో 54, పోలీసు శాఖలో 41,గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేసే 17మందికి ఉత్తమ అధికారులుగా సేవాపత్రాలు పొందారు. డ్యూటీకన్నా, స్వామిభక్తి ప్రదర్శనకే ఈ పత్రాలిచ్చారన్న విమర్శ పేరేడ్ గ్రౌండ్‌లో వినపడింది.

జిల్లా జడ్జి ఆకస్మిక బదలీ

జిల్లా సెషన్స్ జడ్జి బి. చంద్ర కుమార్‌ను ఆకస్మికంగా బదలీ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన్ను అనంతపూర్ ఇండస్ట్రీస్ డిస్‌ప్యూట్స్ చైర్మన్‌గా నియమించి, హైదరాబాద్ లేబర్ కోర్టు జడ్జి డి.అప్పారావును నెల్లూరుకు నియమించారు. చంద్ర కుమార్ జడ్జిగా పనిచేసిన యేడాది కాలంలో జిల్లావ్యాప్తంగా లోక్ అదాలత్ కార్యక్రమాలు విరివిగా ఏర్పాటు చేశారు. చంద్రకుమార్ మంచి వక్త, అధ్యాత్మిక ఆలోచనలున్న వ్యక్తి. ఆయన ఆకస్మిక బదలీకి కారణాలు తెలియడం లేదు.

స్వంత మనుషులే చంప బోతున్నారట

తన కుమార్తె సుశీల, కోడలు జయరత్నలక్ష్మి తన ఆస్తి స్వంతం చేసుకోను చంపే ప్రయత్నం చేస్తున్నారని స్టోన్‌హౌస్ పేట లక్ష్మీపురానికి చెందిన మునగాల తులసమ్మ వాపోయింది. బుధవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మత్తు మాత్రలు కరిగించి నోట్లో పోశారని స్థానికులు తనను రక్షించి పెద్దాస్పత్రిలో చేర్పించడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా రెండవ పట్టణ ఎస్ఐ విజయభాస్కర్ రాజకీయ వత్తిడుల మూలంగా తన ఫిర్యాదును పక్కన తీసిపెట్టాడని కన్నీళ్ల పర్యంతమయ్యింది. స్వంత మనుషుల నుంచి తన ప్రాణాలను రక్షించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను తులసమ్మ అభ్యర్థించింది.

వేణుగోపాలయ్యకు సన్మానం

విఆర్ కాలేజీ మాజీ తెలుగు శాఖాధిపతి, సాహితీవేత్త, మాజీ వేణుగోపాలయ్య రెండేళ్లపాటు నిరంతరాయంగా 'ఆంధ్ర మహాభారతాన్ని ప్రవచించిన' సందర్భాన్ని పురస్కరించుకొని 9తేది సన్మానించారు. ప్రవచనం కొనసాగిన మూలాపేటలోని అన్నపూర్ణ గోవిందరెడ్డి సరస్వతీ సమాజం ఆవరణంలోనే ఈ సన్మానంకూడా జరిగింది. గోపాలయ్య బహుముఖ ప్రజ్ఞను అగస్త్య రెడ్డి వెంకురెడ్డి, వేదం వెంకట్రామన్, ఉడాలి నరసింహశాస్త్రి, చింతలపాటి పూర్ణానంద శాస్త్రి, డాక్టర్ కె. నరసింహారెడ్డి, కొనియాడారు. సమాజం అధ్యక్ష, కార్యదర్శులు ములుమూడి బాలసుబ్రమణ్యం, ఎమ్వీ రామిరెడ్డి, రంగస్థల నటుడు పొన్నాల రామసుబ్బారెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీరామ్ చిట్స్ సేవ

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నెల్లూరు శ్రీరామ్ చిట్స్ నెల్లూరుజోన్ నేతృత్వంలో సిబ్బంది శంకరాగ్రహంలోని రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాలకువెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న 200మంది రోగులకు పండ్లు, పాలు, పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో చిట్స్ రీజినల్ మేనేజర్ జిసి. ప్రసాద్ నాయుడు, బ్రాంచి వన్ మేనేజర్ శ్రీమన్నారాయణ, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఏజంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

షిర్డిసాయిబాబా గురుపూర్ణిమ

నెల్లూరు గాంధీ నగర్‌లోని షిర్డి సాయిబాబా మందిరంలో గురుపూర్ణిమ మహోత్సవాలు జూలై 24తేదినుంచి ఆగష్టు 2తేది వరకు అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో బాబాకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, సామూహిక సహస్ర నామపూజలు, అనంతరం హారతీ కార్యక్రమాలు జరిగాయి.

ప్రతిదినం కోఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో టిటిడి అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరక్టర్ మేడసాని మోహన్, శ్రీకృష్ణ కథావైభవం ఉపన్యాస యజ్ఞంలో భాగంగా శ్రీకృష్ణజననం, కృష్ణలీలలు, దుష్ట సంహారం, కంసుని వధ, రుక్మిణీ కళ్యాణం, నరకాసురవధ, గజేంద్ర మోక్షం, భీమ జరాసంధుల యుద్ధం, పాండవ అరణ్యవాసం, అజ్ఞాత వాసం, శ్రీకృష్ణ రాయబారం, కురుక్షేత్ర యుద్ధం, శ్రీకృష్ణావతార సమాప్తి వరకు చక్కగా ప్రవచించారు. మేడసాని మోహన్‌ను 1తేది నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి సన్మానించారు. 2తేది సాయి మందిరంలో వేలాదిమందికి అన్నసంతర్పణ చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్ మన్నెం అమర్‌నాథ్‌రెడ్డి.

చేనేత కార్మికుల ధర్నా 28న

చేనేత రంగాన్ని పరిరక్షించాలని కోరుతూ ఈ నెల28తేది జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ

తారువు గు పేజీలో

విదేశీయాన శుభాకాంక్షలు





BPL కంపెనీ కలర్ టీవీలు అత్యధికంగా విక్రయించి, ఆంధ్ర రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిన M/s. సాయి బిజినెస్, నెల్లూరు ప్రొప్రయిటర్

శ్రీ పి.సీతారామ్ గారు

8.8.2002తేదిన ఇండియా నుంచి బయలుదేరి స్విట్జర్లాండ్, కొలంబోలలో పర్యటన పూర్తిచేసుకొని విజయవంతంగా 15.8.2002తేది తిరిగి వచ్చిన శుభ సందర్భంలో వారు వ్యాపార రంగంలో మరెన్నో అవార్డులు సాధించాలని కోరుకుంటూ

మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

BPL LTD.,

బీమా కేసరి కాంప్లెక్స్, కృష్ణానగర్, విజయవాడ 520 007

వీరు గతంలో BPL కంపెనీ ద్వారా సింగపూర్, బ్యాంకాక్, పట్టయ, పుకెట్, మలేషియా, జెంటింగ్ ఐర్లాండ్, హాకాంగ్, చైనా, ఖాట్మండు, లండన్, ప్యారీస్, వెనీస్, ఇస్తాంబుల్, ఫ్రాంక్‌ఫర్ట్, దుబాయ్ మొదలగు దేశాలు పర్యటించి వున్నారు.



శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి



శ్రీ ఆనం వివేకానందరెడ్డి



శ్రీ ఆనం రామనారాయణరెడ్డి





వి. రంగారావు



కె.రామ్మోహన్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా చేసిన సేవకు గుర్తింపుగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమించిన మాన్యులు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి

నరసారావుపేట ఎమ్పీ గారికి, మరియు పదవి రావడానికి సహకరించిన నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మేకల నరేంద్రరెడ్డి

జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి



వి.ఎస్.కృష్ణారెడ్డి



కె.ముసుస్వామిరెడ్డి




పి. సిద్ధన్న




పేనాటి సురేష్‌రెడ్డి



ఎం. మాల్యాద్రి



ఎ.సుధాకర్‌రావు



మాదాసు కేశవనాయుడు



మలిశెట్టి వెంకటేశ్వర్లు

అభినందనలతో మయూరి ఆర్కెస్ట్రా, పిడూరు శ్రీధర్‌రెడ్డి, కాకు శ్రీనివాసులురెడ్డి & బ్రదర్స్, ఎస్.కె.రఫీ, విక్టరీ స్టడీ సర్కిల్, బి.వి. నరసింహారావు, సిహెచ్. రఘునాథరెడ్డి, వంటేరు శివకుమార్‌రెడ్డి, కె. శ్రీనివాస్

బిడియమెందుకు

మొదటి పేజీ కొరవ

ఎం.వెంకయ్య నాయుడు ప్రధాని దగ్గరకు పరుగెత్తి, ప్రమాద హెచ్చరిక చేశాడు. దానితో వాజ్‌పాయి శరద్‌యాదవ్‌ను పిలిపించి, బియ్యం ఎగుమతి ఉత్తర్వులు ఇప్పించారు. తలోగా కేంద్రంలోని అధికారి ఒకరు - బియ్యం అక్రమాలపై వివరణ కోరుతూ చీఫ్ సెక్రటరికి నోటీస్ పంపాడు.

ఈ పరిణామాలన్నీ కలిసి తెలుగు దేశం ప్రభుత్వాన్ని దేశ ప్రజల ఎదుట దోషిగా నిలబెట్టాయి. ఇప్పటి వరకు ఢిల్లీ వర్గాలలో చంద్రబాబుకు వున్న ప్రతిష్టకు ఇది భంగకరంగా మారింది. దీన్ని వెయ్యి కోట్ల రూపాయల బీమార్ పశువుల దాణా కుంభకోణం కంటే పెద్ద గోల్మాల్‌గా భావిస్తున్నాయి జాతీయ ప్రచార సాధనాలు.

ఈ చెడ్డ పేరు నుంచి బయట పడాలంటే - మొత్తం పథకం అమలుపై దర్యాప్తు జరిపించాలి. సిబిఐ వంటి సంస్థలకు ఆ బాధ్యత అప్పచెప్పాలి.

అయితే దర్యాప్తు జరిపించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు; చంద్రబాబుకు మొదటి నుంచి ఏ ఆరోపణపైనా విచారణ జరిపించడం ఇష్టం వుండదు. అందులోనూ ఇది బృహత్ పథకం. ఈ పథకంలో దర్యాప్తు అంటూ కెలకడం మొదలు పెడితే తీగ లాగితే డొంక కదిలిన చందానా ఎక్కడెక్కడో, ఎవరెవరో ఇరుక్కు పోతారన్నది ఆయన భయం. ఆ మాట కూడా నిజమే. ఈ పథకంతో పూర్తి రాజకీయ ప్రయోజనాలు పొందడం కోసం ఆయన చాలా తప్పులు చేశాడు. సాధారణంగా ఇటువంటి పథకాల క్రింద పనులు మంజూరు చేసే అధికారం కలెక్టర్లకు వుంటుంది. అయితే అందరు కలెక్టర్లు అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరించలేరు. గుంటూరు వంటి జిల్లాలో అది పెద్ద సమస్య అయ్యింది. అందువల్ల పనుల మంజూరు అధికారం కలెక్టర్ నుంచి తప్పించి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులకు అప్పచెప్పారు. ఇన్‌ఛార్జ్ మంత్రులు రాజకీయ వాదులు; వారికి చట్ట పరిధిలో ఎటువంటి బాధ్యతా వుండదు. పైగా ఆయా జిల్లాల గురించి వారికి కనీస అవగాహన కూడా వుండదు. ఆ జిల్లా ఎమ్మెల్యేలు ఏమి చెప్తే అది చేయడం తప్ప స్వంతంగా నిర్ణయం తీసుకోగల్గే అవకాశం లేదు. ఎమ్మెల్యే లంటే - తెలుగుదేశం వారు మాత్రమేనని వేరుగా చెప్పే పని లేదు కదా?

ఇప్పుడు విచారణ జరిపిస్తే మొత్తం తెలుగు దేశం ఎమ్మెల్యేలు ఇరుక్కు పోతారు. అన్నీ వారి సిఫారసులే మరి. అందువల్లే బియ్యంపై దర్యాప్తు అంటే అంతగా బిడియపడుతున్నది రాష్ట్ర ప్రభుత్వం. ఎవరైనా తెల్సి తెల్సి తమ దొంగతనం తాముగా బయట పెట్టుకోలేరు కదా?

దండకాలు

మొదటి పేజీ కొరవ

డబ్బు ఎవరి జేబు నింపింది మాత్రం తెలియదు.

బాల కార్మికులు అంటే సమాజ శరీరం మీద వ్రణం వంటి వారు. వారి జీవితాల నిండా దైన్యమే. దీనమాత పెదవిపైన వాడిన చిరునవ్వుల వంటి ఈ నిర్భాగ్యుల జీవితాలలో వెలుగు ప్రసాదించడం ఒక మహత్కార్యం. ఆ ప్రయత్నం ప్రభుత్వం చేసినా, ప్రైవేట్ వ్యక్తులు చేసినా ఆనందించవల్సిన విషయం. అయితే వారి దైన్యం నుంచి కూడా లాభం పిండుకోవాలని తలపెట్టడం మాత్రం పరమ నీచకృత్యం. శవాల మీద బొరుగులు ఏరుకతినే నికృష్టుల కంటే హీనమైన వారు - బాల కార్మికుల పేరిట చందాలు దండి జేబు నింపుకొనే వారు.

కలెక్టర్ గారి పేరు మీద ఇంత నీచమైన దోపిడీ జరుగుతున్నది. ఇందులో కలెక్టర్ గారికి ప్రమేయం వుంటుందని మేము ఆరోపించడం లేదు. కాని ఈ విషయంలో తన పేరు దుర్వినియోగం అవుతున్నా కలెక్టర్ గారు పట్టి పట్టనట్లు మౌనం వహించడం మాత్రం మహాపరాధం. ఎందువల్లనో మన కలెక్టర్ అనంత రాము గారు హిమాలయాల నుంచి దిగుమతైన మౌన మునివలె వుంటారు. తామరాకు మీద నీటి బొట్టువలె ప్రవర్తిస్తున్నారు. పనికి ఆహార పథకంలో లక్షల దోపిడీ జరుగుతున్నా పట్టించుకోడు; విజిలెన్స్ అధికారులు పట్టుకున్న కేసులను చూసి చూడనట్లు వదిలేస్తున్నాడు. తన ఆఫీసు ప్రాంగణంలో ఉద్యోగులు, తతిమా అధికారులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నా తనకు సంబంధం లేనట్లు గడిపేస్తున్నాడు. తాను వున్నాను అని ప్రజలకు చెప్పడానికి అప్పుడప్పుడు ఏ ఆస్పత్రికో పోలియో చుక్కలు రంగులు పెట్టి వచ్చేస్తుంటాడు. దానితో జిల్లాలో పరిపాలన మొత్తటి రాతు చేతిలో గుర్రం పరి మూరు కాళ్ల మీద సరుస్తున్నది.

వ్యక్తిగతంగా సాత్వికత కల్గి వుండడం మంచిదే; కాని అధికారిక బాధ్యతలు నిర్వహించేటప్పుడు వ్యక్తిగత బలహీనతలు పరిపాలనకు అడ్డంకి కాకూడదు. కలెక్టర్ అంటే ప్రభుత్వ ఉద్యోగి; జీతం తీసుకుని పని చేసే అధికారి. ప్రజల ఆస్తులకు, ప్రభుత్వ ఖజానాకు ధర్మకర్త వంటి వాడు. ఆ విషయం మర్చిపోయి, ఎవరెట్లా పోతే నాకేమి అన్నట్లు నిమ్మలంగా కాలం గడిపేయడం సమంజసం కాదు. ఇతరత్రా సంగతులెట్లా పోయినా, బాల కార్మికుల పేరిట జరిగిన ఈ నీచ కృత్యంపై దర్యాప్తు జరిపించి, దోషులైన అధికారులపై చర్య తీసుకోవడం తోపాటు, వారు దండిన డబ్బు కక్కించి, దాన్ని నిజమైన బాల కార్మికుల సంక్షేమానికి వాడడం అవసరం. ఇందులోనూ ఆయన మౌనం వహిస్తే జనం క్షమించరు.

అబ్బే, అదేమీ లేదు!

విద్యానిధి పద్దుకు దండకాలు అన్నమాట నిజం కాదని ఒక జిల్లా అధికారి కొట్టి పారేస్తున్నాడు. విద్యానిధికి విద్యా కమిటీలే చందాలు దండుకోవచ్చని ప్రభుత్వం చెప్పింది. ఈ నిధులన్నీ డిఇఓ పేరిట బ్యాంకులో వేస్తున్నాము. అయితే అక్కడక్కడా కొందరు పదోన్నతులు స్థానిక విద్యా కమిటీల అవసరాల కంటే అధికంగా వసూళ్లు ఇస్తున్నారు. అల్లూరులో మాజీ మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి గారు ఇట్లా లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు.

ఎస్సీ ఎస్టీ విభాగం చందాలు దండిందన్నది కూడా నిజం కాదు. జిల్లా లిక్కర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఒక లక్ష రూపాయల చందా ఇచ్చింది నిజం. అంతకు మించి అంగళ్ల మీద పడి దండుకాలు చేయలేదు - అని చెప్పారా అధికారి!

అధికారులు అట్లాకాక, ఇంకో రీతిలో వివరణ ఇవ్వగలరు చెప్పండి?

నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ కొరవ

హిస్తున్నట్లు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శాంతారావు చెప్పారు. 14వతేది సిపిఎం ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల చేనేత రంగం సంక్షోభంలో పడి, రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ప్రతిపక్షాల వైఖరివల్ల పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ప్రభుత్వం ప్రకటించడం దాని దివాళాకోరుతనాన్ని ఎత్తి చూపుతుంది. చేనేతకు ముడి సరుకైన చిలప నూలుపై 9.2శాతం పన్ను అదనంగా విధించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో గొరుచుట్టుపై రోకటి పోటు లాంటి నిర్ణయమన్నారు.

కృతజ్ఞతాభివందనములు



శ్రీమతి సోనియాగాంధి
ఎఐసిసి అధ్యక్షురాలు



శ్రీ వెంకట్రావ్
ఏపీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



శ్రీ సి.వి.శేషారెడ్డి
డిసిసి అధ్యక్షులు



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి
వెంకటగిరి శాసనసభ్యురాలు



శ్రీ ఆనం రామనారాయణరెడ్డి
రాపూరు శాసనసభ్యులు



శ్రీ ఆనం వివేకానందరెడ్డి
నెల్లూరు శాసనసభ్యులు



శ్రీ బొల్లినేని కృష్ణయ్య
ఆత్మకూరు శాసనసభ్యులు



శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి
పార్లమెంటు సభ్యులు మరియు
స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ ఛేర్మన్



శ్రీ చెంచలబాబు యాదవ్
జిల్లా పరిషత్ ఛేర్మన్, నెల్లూరు



శ్రీ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి
మాజీ శాసనసభ్యులు, అల్లూరు



శ్రీమతి పనబాక లక్ష్మి
మాజీ ఎమ్పీ



శ్రీ పసల పెంచలయ్య
మాజీ మంత్రివర్యులు



శ్రీ కలికి యానాదిరెడ్డి
మాజీ మంత్రివర్యులు



శ్రీ చేవూరు దేవకుమార్‌రెడ్డి
ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు
కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్



శ్రీ బి.సుందరరామిరెడ్డి
మాజీ శాసనసభ్యులు, ఆత్మకూరు

మా ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారి ఆశీస్సులతో,
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, శాసనసభ్యులు, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకుల సహకారంతో నన్ను జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించిన శుభ సందర్భంగా
అందరికీ **నా కృతజ్ఞతాభివందనములు.**



శ్రీ మేకపాటి చంద్రశేఖరరెడ్డి
ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్



మందిపాటి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి
నెల్లూరు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

అపార్టుమెంటా? కట్టుబడి ఇల్లా అన్నింటిలోకి ఏ ఇల్లు మేలు?

* అపార్టుమెంట్ ఇల్లు కొనాలని వుంటి శ్రమ తగ్గుతుంది కదా? ఇల్లు కట్టుకుందామని మా అవిత గోల. ఏ ఇల్లు మేలు చెప్పండి?

కె.సాయిబాబా బద్వేలు

అభిరుచులు, యిష్టాయిష్టాలు తర్వాతి సంగతి! ముందు వాస్తు. వాస్తు లేని ఇల్లు సెప్టిక్ అయ్యే కాలిములు!

* ఆ మధ్య ఆగ్రా వెళ్లాం. తాజ్ మహల్ దగ్గర సాయం సంధ్య ఒక అద్భుత కమనీయ దృశ్యం- మీరు చూశారా? ఆ కట్టడం వాస్తు మహాత్మ్యం ఎమిటో? ఆ వింత ఆకర్షణ ఎలా వచ్చింది?

కె.సుందరీబాబు చిత్తూరు.

మీరన్నది నిజమే! నేను తాజ్ మహల్ చూశాను. వాస్తు ఉన్నప్పుడే ఏ కట్టడానికైనా కళాకాంతులు వస్తాయి. తాజ్‌మహల్ నాలుగు వైపులు 'సమస్థితి' కట్టడాలు. ఉత్తరాన యమున, తూర్పు తీసేయమంటున్నారు!

వై.వి. శ్రీనివాసాచారి కంచుమూరు

మీరు ప్రశ్నతోపాటు ప్లాను పంపించి చాలా మంచిపని చేశారు. తూర్పుకు ఈశాన్యానికి, ఉచ్చానికి, నీచానికి తేడాతెలియదు మీరు చూపించిన వాళ్లందరికి! మామిడి చెట్టు ఫలిస్తున్నది. పైగా శ్రావణ్మాసమంతా ఫలాలే నైవేద్యంగా పెడుతున్నారు. ఆపై చెట్టు ఈశాన్యంలో లేదు. అందుచేత నిరభ్యంతరంగా ఉంచవచ్చు చెట్టును.

* మాది రెండోపెళ్లి ఆయనకు 50సంవత్సరాలు. పెళ్లైనప్పటి నుంచి అన్నీ కష్టాలే - నష్టాలే. అందరూ నన్నే ఆడి పోసుకుంటున్నారు. ఆతనికో కూతురుంది! ఆమె జాతకం పంపిస్తున్నాను.

బి. సీతామహాలక్ష్మి కావలి

మీ తెలివి తేటలకు ధన్యవాదాలు తల్లీ! మిమ్మల్ని అనడం ఇంట్లోవాళ్ల తప్పయితే అతని కుమార్తెను బలి పశువును చేయడానికి మీరు ప్రయత్నించడం మహాతప్పు. అమ్మాయిది గురుదోష - గొప్పింటి కోడలవుతుంది. మీ ప్రవర్తన మార్చుకోండి. లేకపోతే ఆ అమ్మాయి దృష్టిలో దోషిగా మిగులుతారు.

* మెట్లు ఏయింటికైనా ఏ సంఖ్యలో ఉండాలి

వి. ప్రభుదాస్ నాయుడుపేట

ఇంట్లో మెట్లయినా, మిద్దెపైకి మెట్లయినా సరి సంఖ్యలో వుండటం మంచిది.

* శక్తి దేవాలయాలు, సాధు దేవాలయాలు వివరించండి? వీటిలో ఆగమదోషాలుంటే నిర్మాణ దాత ధనహాని, ప్రాణ హానికి లోనవుతాడంటారు ఎందుచేత?

పిలకా పరబ్రహ్మశాస్త్రి చెన్నై

కాళి, భైరవి, రాజరాజేశ్వరీ ఆలయాలు శక్తికి, సాయిబాబా, దత్తాత్రేయ, వీరబ్రహ్మం ఆలయాలు సాధుత్వానికి ప్రతీకలు - ఆగమ శాస్త్ర విధులతో నిర్మించవలసి వుంది. ఆగమ దోషాలు నిర్మాణ దాతను పట్టి పీడిస్తాయి. అందువల్ల అలా అన్నారు.

* తూర్పు యిల్లు దక్షిణగేటు మాయింటికున్నాయి. మేము వాస్తునెలా పాటించాలి?

టి. లక్ష్మీప్రసన్న బెంగుళూరు

ఈ విషయంలో చాలా వాద ప్రతివాదాలున్నాయి. అయితే ఇల్లు తూర్పు ముఖం కాబట్టి మెట్లు తూర్పు వాస్తుపరంగా నైరుతిలోనూ, డ్రైనేజి కాలువ దక్షిణ ఆగ్నేయంలోనూ నిర్మించాలి.

* మాయింటి వాస్తు బాగుందని మీరొకసారి చెప్పారు. అప్పట్లో ఒక విషయం దాచాము. అమ్మాయికి వయసు మీరిపోతున్నా పెళ్లి కావడం లేదు!

జి.నారాయణ ఆత్మకూరు

అమ్మాయి పుట్టిన తేది పరిశీలించాను. అధిపతి 'శని' అమ్మాయికి వెంటనే 'నీలం'ధరింప జేయాలి. ఇంట్లో 'లక్ష్మీ యుత వాస్తుయంత్రాన్ని' ప్రతిష్టించుకోవాలి. మీ సమస్య పరిష్కారం అవుతుంది.

* మా ప్లాను పంపిస్తున్నాను. దోషాలు ఫలితాలు నిష్కర్షగా రాయండి పర్వాలేదు.

సి.వి. సుందరరామిరెడ్డి గూడూరు.

తూర్పు హద్దుపై నిర్మాణం చేశారు. మగ పిల్లలపై ప్రభావం ఎక్కువ. చెడు అలవాట్లకులోనై, చేతి కందకుండా పోతారు- ఆగ్నేయం, వాయువ్యం అవాస్తు' కనిపిస్తుంది. స్త్రీ వ్యాధిగ్రస్తురాలవుతుంది. కలహాలు, కోర్టు వ్యాజ్యాలు వాయువ్య ఫలితాలవుతున్నాయి.



నెల్లూరులో గత తొమ్మిదేళ్లుగా 'యాదే రఫీ' పేరిట మహమ్మద్ రఫీ పాడిన గీతాల కచ్చేరి నిర్వహిస్తున్న జబీర్‌హుస్సేన్‌ను సన్మానిస్తున్న మైనార్టీ నేతలు షమ్మీ, డాక్టర్ నయీమ్, హుస్సేనీ, షఫీ, ఖాజావలిలతో నందా ఫ్యాన్స్ అధినేత నందగోపాల్.

కీచకుడు

5వ పేజీ కొరవ

ద్వంద్వార్థాలతో వ్యాఖ్యానాలు చేయడం, మంచినీళ్లు తెమ్మని వుద్యోగినులను కోరి తెచ్చినవారి చేతులు నొక్కడంవంటి తుంటరి చేష్టలు చేస్తున్నాడట. నెల రోజుల క్రిందట ఇక్కడ శిక్షణ నిమిత్తం తన భర్తతో కలసివెళ్లిన వుద్యోగిని భర్త సమక్షంలోనే చేయివ్వమని ఈ అధికారి అడిగాడట. భర్త పక్కనే వున్నాడన్న ధైర్యంతో చేయివ్వగా నాజూకుగా వుందని నలుపుతుండగా మహిళావుద్యోగి భర్త తిట్లకు లంకించుకోవడంతో నారాయణగారు వదిలారట. లంచ్ అవర్‌లో ఉద్యోగినులకు ప్రత్యేక క్లాస్ చెబుతానని తన రూముకు పిలిపించి గలీజు మాటలు మాట్లాడుతున్నట్లు ఇక్కడ శిక్షణపొందిన వుద్యోగినులు జమీన్ రైతు విలేఖరికి కన్నీళ్ల పర్యంతమై చెప్పారు. తన కంటికింపుగా కనపడ్డ ఒక మహిళా వుద్యోగినిని హైదరాబాద్ రామోజీ ఫిలిం స్టూడియో చూచి వద్దాం... వస్తావా అని రోజూ వేధించేవాడట. శిక్షణమానిఉద్యోగినులు కట్టుకున్న చీరలు, బొకెట్ల వ్యవహారంలోనూ పనికిమాలిన సలహాలు ఇస్తున్నాడట. తాను చెప్పినట్లు వినకుంటే ప్రభుత్వానికి ప్రత్యేక నివేదికలు పంపి వుద్యోగం నుంచి పీకించేస్తానని హెచ్చరికలు చేస్తున్నాడట. ఈ శిక్షణా కేంద్రానికి సంబంధించిన పలురకాల నిధులు కూడా నారాయణ స్వాహా చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ఉద్యోగులు వృత్తి నైపుణ్యం పెంచేందుకుగాను ఇటువంటి సరసులను శిక్షణాధికారిగా నియమించిన వారిని ఏమనాలో అర్థం కావడంలేదు. బిల్లా కలెక్టర్ అనంతరాము అన్నివ్యవహారాల్లో మాదిరి మెతగ్గా వ్యవహరించక ఈ విషయంలో రహస్యవిచారణ జరిపి నారాయణగారి రిమ్మతెగులు తగ్గేలా వెనువెంటనే చర్యలుతీసుకోవాలి.

ఉదయగిరి అభివృద్ధికి విశేష కృషి చేస్తా!

ముస్లింలు ఎక్కువ సంఖ్యలో నివసించే ఉదయగిరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలుకు ప్రయత్నిస్తున్నట్లు మండలాధ్యక్షుడు షేక్ షబ్బీర్ చెప్పారు. ఆదివారం ఉదయగిరిలో జరిగిన అంజుమన్ తరఫ్ని సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ఏకైక ముస్లిం మండలాధ్యక్షుడ్ని నేనే. ఉదయగిరి అభివృద్ధికి జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు, ఎమ్మెల్యే విజయరామిరెడ్డి కూడా తమ వంతుగా కృషి చేస్తున్నారు. ఇక్కడి అంజుమన్ తరఫ్ని ఉర్దూ ప్రాథమిక పాఠశాలను వున్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయించడమే గాక, మైనార్టీ కమ్యూనిటీ హాలు అభివృద్ధికి లక్ష రూపాయల ఇఎఎస్ గ్రాంటు మంజూరు చేయించినట్లు చెప్పారు. తన ఏడాది పాలనలో మండలంలోని కృష్ణంపల్లె, పుల్లాయిపాళెం, గండిపాళెంలలో రోడ్లు, భవనాల అభివృద్ధికి రెండు లక్షలు, జి.చెరువు పల్లెలో సిమెంటు రోడ్ల నిర్మాణానికి 1.5లక్షలు, గండిపాళెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మూడు లక్షలు ఖర్చు పెట్టానన్నారు. ఉదయగిరిలోని పలు వీధుల్లో సిమెంటురోడ్ల నిర్మాణానికి 3లక్షల 50వేలు ఖర్చు పెట్టినట్లు చెప్పారు. 22లక్షల రూపాయలతో మండలంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టను ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు వివరించారు.

మునిసుందరం రెండు కవితలు!

[చి.జి.రలు, వెల:12/-, చీకటి దీపాలు, వెల:30/-లు, ప్రతులకు: శ్రీమతి ఎన్.లక్ష్మీరాజ్యం, 10-3-190-A2, కోటకొమ్మల వీధి, తిరుపతి - 517 501]

భావుకత్వం, ఆవేశం వున్న కవిత్వ ఉద్యమకారుడు ఎస్.మునిసుందరం. కవి, నాటక రచయితగా ఆయన ఆంధ్రలో సుప్రసిద్ధుడు.

సామాజిక జీవన చిత్రాల్ని ఆయన కవితల్లో ప్రదర్శిస్తాడు. ఈ మధ్య కాలంలో ఆయన చి.జి.రలు, చీకటి దీపాలు సంపుటాలను వెలువరించారు. 'చిజిరలు' రచయితల విశ్లేషణలు, పరిశీలనలు వున్నాయి. చిన్న పద్యాల్లా నాలుగులైన్లలో వ్యక్తిత్వం, కవిత్వం, తత్వం చిత్రీకరించారు. వాటిలో పదాల కోసం ఆయన వెతుక్కోలేదు. కవితాభావ చిత్రాలు మనసుల్ని ఆకట్టుకుంటాయి. ఉదాహరణకు సుప్రసిద్ధ కథా రచయిత మధురాంతకం గురించి రాస్తూ...

'కథల కంచి, పుస్తకాల సంచి మధురాంతకం, రాజారాం! మానవ స్వభావాల చిత్రణలో మేటి, ఆయనకు మా సలాం!!' అంటారు. దాదాపు 130 పద్యాలున్నాయి. పుస్తకం ప్రసిద్ధ నవలా రచయిత 'కెఎస్వీ'కి అంకితమిచ్చారు.

***

రెండో పుస్తకం 'చీకటి దీపాలు' విశిష్టమైన కవితల సమాహారం. చీకటి నిరాశకు సంకేతం. నిరాసక్తతకూ ఉదాసీనత్వానికి అర్థం. మునిసుందరం రసానుభూతి, అనుస్పాదన గుణాలున్నాయి. అభిరుచి, ఆయన మనస్తత్వానికి నేస్తం. ఆవేశం ఆయన రక్తంలో ప్రవహించే అరుణాశ్వం. అంచేత ఆయన కవిత సమాజంలోని నైచ్యాన్ని, కల్మషాన్ని తుడిచిపెడుతూ కవితా కరవాలాల చప్పుడు వినిపిస్తుంది.

ఆయన స్పందనతో అంటాడు, 'యూనివర్శిటీలు మూగవి', 'అకాడమిలు గుడ్డివి' - ఎంత నిజం!

కవిత్వంలో ఆవేశం పాలున్నా కవిత్వీకరణలే హెచ్చుగా కనిపిస్తాయి.

శ్రీ గంధాన్ని చుట్టిన
విషభుజంగాలూ
పున్నమిని కాటేసే
కారు చీకట్లూ
నిరాశల మేఘనగాలూ!

ఈ సంపుటిలో దాదాపు 50దాకా వచన కవిత్వాలున్నాయి. మునిసుందరం గతంలో వెలువరించిన అడవి పూలు, మానవతా మేలుకో, గుండెల్లోవాన, మునిసుందరాలు, ఈ గుండె అలసిపోదు కవితకు ఈ సంపుటి భిన్నం. పరిణతి, ప్రతిభ సంపుటిలో అధికంగా కనిపిస్తుంది. అయితే కవి విమర్శకుడు కావాలి. ఆ విమర్శకతత్వం ఉంటబట్టే శ్రీశ్రీ మహాకవి అయ్యాడు.

-పాయసం సుబ్రహ్మణ్యం

వాస్తు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

వాస్తు సందేహాలకు పాయసం సుబ్రహ్మణ్య మహర్షి పత్రికాముఖంగా సమాధానాలిస్తారు. ప్రశ్నలు పంపవలసిన చిరునామా -

ఆచార్య సుబ్రహ్మణ్యమహర్షి,
c/o జమీన్‌రైతు,
పొగతోట సెంటర్, నెల్లూరు - 1

వాహ నియై ప్రవహించడం ఇక్కడి మహోత్కృష్ట వాస్తు లక్షణం. పైగా 90డిగ్రీల దిక్సూచితో చూస్తే భిచ్చి తంగా ఉంటుంది.

* నాదో వింత గాథ. మా ఆయన చాలా మంచివ్యక్తి. నన్ను చాలా ప్రేమగా చూసుకుంటాడు. తాగి వస్తాడప్పుడప్పుడూ - అప్పుడు ఆ బూతు లిక వినలేం! ఆ పిడిగుద్దులు భరించలేం - అయితే ఉద యాన్నే క్షమించమని వేడుస్తాడు, ప్లాను పంపిస్తున్నాను మీ సోదరిగా భావించి పరిష్కారం చెప్పండి.

ఎం. ఉమామహేశ్వరి శ్రీశైలం

మీ ప్లాను క్షుణ్ణంగా పరిశీలించాను. వాయువ్యంలో లెట్రిన్ ట్యాంకు తీసివేసి తూర్పు ఆగ్నేయ ద్వారాన్ని పశ్చిమ నైరుతి ద్వారాన్ని మార్చి తూర్పు ఈశాన్యం, పశ్చిమ వాయువ్య ద్వారాలు ఏర్పాటు చేయండి. అమ్మా! చివర ఒక్క మాట. తాగివచ్చి అలా ప్రవర్తిస్తుంటే అతనికలా అవార్డులు, రివార్డులు ఇస్తామేం తల్లీ! తక్షణం సైకి యాట్రిస్ట్‌కు చూపించు దాలా అర్జెంటు!

* తూర్పువైపు మామిడి పళ్ల చెట్టు వుంది. సెప్టంబరు వరకు కాయలు కాస్తూనే వుంటుంది! ఎవరికి చూపించినా తక్షణం

మీరు సరసులు కారండీ

తెలుగు ప్రేక్షకులపై ముంతాజ్ కసురు

తెలుగు ప్రేక్షకులు సరసులు కాదని నటి ముంతాజ్ చెబుతోంది. ఎంత అర్థనగ్నంగా నటించినా తమను ఎందుకు ఆదరించటం లేదని నిలదీస్తోంది. హలో మైడియర్ మోనిషా చిత్రం ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన సోయగాల ముంతాజ్ 'అమ్మో ఒకటో తారీఖు, ఖుషీ, చాక్లెట్ చిత్రాల్లో దేహ ప్రదర్శన బాగానే చేసింది. కానీ ఇక్కడ తగినంత గుర్తింపు రాకపోయినా తమిళంలో సెక్సీ స్టార్‌గా పేరు తెచ్చుకొని అక్కడి సినిమాలకే పరిమితమైనా, తెలుగు ప్రేక్షకుల అభిమానం పొందాలన్న కోరిక మాత్రం ఆమె మనసులో దాగుంది. తమిళంలో సూపర్ హిట్టయి తెలుగులో తిరిగి తీస్తున్న 'జెమిని' చిత్రంలో వెంకటేష్ సరసన నటిస్తుంది. హాటింగ్ గ్యాప్‌లో మాట్లాడుతూ జెమిని చిత్రంలో నాపాత్ర తెలుగు ప్రేక్షకులకు నచ్చితీరుతుంది. నేను లావుగా వున్నా కష్టపడి డ్యాన్స్ చేస్తా; బాగా నటిస్తా. తెలుగు ప్రేక్షకులు ఎందరో నటీమణులను ఆదరిస్తూ నావంటి అందగత్తెకు పెద్దగా ప్రోత్సాహం ఇవ్వక పోవడం చూస్తుంటే ఇక్కడి వారు అంత సరసులు కాదేమోనన్న సందేహం కలుగుతుంది. లావు సుందరీమణులు ఇప్పటి తెలుగు ప్రేక్షకులకు నచ్చరని ముంతాజ్ తెలుసుకుంటే మంచిది.

పాటల రచయిత్రి మరణం

సినీ పరిశ్రమలో కొన్ని విభాగాల్లో మహిళలు పనిచేస్తున్నారు. కాని పాటల రచయితలు అసలు లేరు. కాని మరాఠీ సినీ గేయ రచయిత్రి శాంతా షెల్కె 72

తొరవ 11వ పేజీలో

సాధనే సౌందర్యం

హైదరాబాద్ సినిమా వార్తలు

తెలుగు పరిశ్రమలో యూత్ ట్రెండ్ సినిమాలు మొదలవ్వక ముందు టాప్ హీరోయిన్ సౌందర్య. నిన్నేప్రేమిస్తా చిత్రంలో ఆమె కాస్తబరువు పెరిగి కనపడడంతో అవకాశాలు తగ్గుతూ వచ్చాయి. ప్రస్తుతం గెలుపు చిత్రంలో ప్రత్యేకంగా లాయర్ పాత్ర పోషిస్తూ హైదరాబాద్ వచ్చిన సౌందర్య మాట్లాడుతూ సినిమా పరిశ్రమలో నెంబర్ వన్ స్థానాలు తరచూ మారుతుంటాయి. వీటిని గూర్చి బాధపడకూడదు. మళ్లీ అవకాశాలు వస్తే నేనేమిటో నిరూపిస్తా. అవకాశాలు లేక గోళ్లు గిల్లుకుంటూ కూర్చోక కన్నడంలో ద్వీప చిత్రాన్ని తీశాను. దీనికి జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా అవార్డు వచ్చింది. రెండు టివీ సీరియల్స్ తీస్తున్నాను. నా మనసుకు నచ్చిన మగవాడు ఇంకా తారస పడనం దువల్ల పెళ్లి విషయమై ఇంకా ఆలోచించ లేదు. ద్వీప విజయం తర్వాత ఇంకాఏదో సాధించాలన్న కోరిక ఎక్కువవుతున్నట్లు సౌందర్య చెప్పింది.

బ్రెండు మారలేదు

హనుమాన్ జంక్షన్ విజయవంత మయ్యాక అన్నీ అటువంటి తరహా

తొరవ 11వ పేజీలో

అసభ్యతకు దూరం

సదా

తేజ తీసిన జయం చిత్రంలో నటించిన హీరోయిన్ సదాకు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు వచ్చింది. పలువురు తెలుగు నిర్మాతలు తమ చిత్రాల్లో నటించమని అడుగుతున్నా ఆమె హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత గల చిత్రాలకే ఓకే అంటూంది. ఇప్పుడిప్పుడే తెలుగు నేర్చుకుంటున్న సదా ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీలో బిటెక్ చేస్తూ సినిమా హీరోయిన్ అయ్యింది. ఈ వైనాన్ని వివరిస్తూ నాకు చిన్నప్పటి నుంచి నటన అంటే ఆసక్తి. ఇంజనీరింగ్ చదువుతూనే శశాచంద్ర ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో యాక్టింగ్ కోర్సులో చేరాను. బ్యాక్ గ్రౌండ్ లేకుండా హీరోయిన్ కాలేరని ఇన్‌స్టిట్యూట్‌లో అందరూ అంటుండేవారు. దేవుడు కరుణించడంతో హీరోయిన్ అయ్యాను. జయం చిత్రంలో 'వెళ్లు... వెళ్లవయ్యా... వెళ్లూ' మేనరిజం ప్రదర్శించను, ఛాన్స్ మీడమండి కిందకు దూకను, గోడమీద సైకిల్‌పైవెళ్లి దృశ్యాల్లో నటించను బాగా కష్టపడ్డాను. తెలుగు ప్రేక్షకులు నన్ను తెలుగు అమ్మాయిలా ఆదరిస్తున్నారు. నేనైతే పోరపాటున కూడా ఎక్స్‌పోజింగ్ చేయను. ఒకవేళ అటువంటి పరిస్థితే వస్తే ఆ పాత్రను సైతం వదులుకుంటానంది. చూద్దాం; సదా ఎన్నిరోజులు ఈ మాట మీద నిలబడుతుందో?

జాతీయ అవార్డు తెచ్చుకోవాలి

నువ్వులేక నేను లేను వంటి హిట్ చిత్రానికి దర్శకత్వం వహించిన కాశీ విశ్వనాథ్ సెలక్టివ్ చిత్రాలను మాత్రమే చేస్తున్నారు. ప్రస్తుతం నాగార్జున హీరోగా అన్నపూర్ణ స్టూడియోస్, జెడి ఆర్ట్స్‌సంస్థ నిర్మించే చిత్రాలకు దర్శకత్వం వహించను ఒప్పుకొన్నారు. ఈ సినిమాల గూర్చి చెబుతూ ప్రేమకథలే కాకుండా మాస్, క్లాస్ వర్గాలకు నచ్చే యాక్షన్, ఫ్యాక్షన్ సినిమాలుకూడా తీస్తాను. సరైన స్క్రిప్ట్, ప్లానింగ్ లేకుండా షూటింగ్‌లకు వెళ్లను. సినిమా రంగంలో ఒక దర్శకుడిగా గుర్తింపు రావడమన్నది అతనికి జాతీయ అవార్డు లభించినప్పుడే సాధ్యమౌతుంది. కాబట్టి నా కెరీర్ ముగిసే లోపల అలాంటి గుర్తింపునిచ్చే జాతీయ అవార్డు పొందడమే తన లక్ష్యమన్నారు.



'శివరామరాజు'లో జగపతిబాబు, వెంకట్, సూనమ్

'రమ్య' తమిళమేళం, భళే!

వద్దంటున్నా అవకాశాలు

రమ్యకృష్ణ సినీ రంగ ప్రవేశం చేసి దశాబ్దం పైనే అయ్యింది. ఆమెకు తెలుగులో అవకాశాలు తగ్గినా తమిళంలో మాత్రం గ్లామర్ స్టార్‌గా ఒక వెలుగు వెలుగుతూనే వుంది. ఈ మధ్య హైదరాబాద్ వచ్చిన రమ్యకృష్ణ పిచ్చాపాటిగా మాట్లాడుతూ తాను నటించిన తొలి తెలుగు చిత్రం సంకీర్తన ఫెయిల్ కావడంతో అందరూ నన్ను ఐరన్ లెగ్ అన్నారు. అల్లరి ప్రియుడు, అల్లుడుగారు హిట్ అవడంతో గోల్డన్‌లెగ్ అన్నారు. గత కొంత కాలంగా రమ్యకృష్ణ ఫెడవుట్ అయ్యిందని తెలుగు చిత్రాల్లో అవకాశాలే ఇవ్వలేదు. రజనీకాంత్ తమిళంలో తీసిన 'నరసింహ' చిత్రంలో నీలాంబరిగా మంచి నటనను ప్రదర్శించడంతో అక్కడ బోలెడన్నిచిత్రాల్లో నటించే అవకాశం వచ్చింది. రజనీకాంత్ మూడేళ్ల తర్వాత మళ్లీ నటించిన బాబా చిత్రంలో నన్ను పిలిచి మరీ వేషం ఇచ్చారు. కమల్‌హాసన్ పరసవ పంచతంత్రంలో నేను పోషించిన పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. తమిళ ప్రేక్షకులు నా ప్రత్యక్ష దైవాలంటుంది రమ్యకృష్ణ.

కుచ్చి కుచ్చి కూనమ్మా - బాగుందమ్మా

చిత్ర సమీక్ష


గ్రిద్దలూరు గోపాలరావు

సినిమాల్లో చిన్నచిన్న పాత్రలు పోషించి నటుడిగా, బుల్లి తెరపై సీరియల్స్‌లో కథా నాయకుడుగా, కొన్ని టివి సీరియల్స్ దర్శకుడుగా అనుభవం ఆర్జించిన నేపధ్యంలో అశోక్ కుమార్ 'కుచ్చి కుచ్చి కూనమ్మా' చిత్రానికి దర్శకుడయ్యాడు. కథ, స్క్రీన్‌ప్లే కూడా ఆయనే వ్రాశాడు. పిల్లల సైకాలజీని ఆధారం చేసుకొని కథ నడిపాడు. కుటుంబ వ్యవహారాల స్పందన, సమకాలీన జీవన పరిస్థితుల సందడి కొంత జత చేయబడ్డాయి. విషయం బాగానే వుంది.

ఉద్యోగాల్లోనూ, వ్యాపారాల్లోను మునిగిపోయి బిజీగా వుండే తల్లిదండ్రులు వారి పిల్లల విషయం పట్టించుకోవడంలేదు. ఇలాంటి తల్లిదండ్రులకు డబ్బు సంపాదనే ధ్యేయంగా వుంటుంది. ఆ డబ్బుతో పిల్లల అవసరాలు తీరుస్తూ వారి బాగును పట్టించుకోవటంలేదు. డబ్బు చేతిలో పడటంతో పిల్లలు చెడు మార్గపు రుచులు మరుగుతున్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వవలసింది డబ్బుకాదు. ఆప్యాయతానురాగాలు యివ్వాలి., మంచి అభిరుచులు నేర్పించాలి. బుద్ధిగా నడచుకొనేందుకు నీతి మార్గాలు చూపాలి. అలా కాని పరిస్థితుల్లో చెడు ప్రభావం పిల్లల మీద పడి భావిపౌరులు కావలసిన పిల్లలు ఎన్నో విధాలుగా నష్ట పోవటమే గాక సమాజం కూడా నష్టపోతుంది. కొంత మంది పెద్దలు తమ అవసరాల కోసం అమాయకులైన పిల్లలను ఉపయోగించుకొనే వారున్నారు. ప్రేమ విషయాలను ఒకరివి ఒకరికి చేరవేసేందుకు ఇంట్లోని పిల్లలను యువతీ యువకులు వాడుకొంటూ వుంటారు. కొంతమంది మాదక ద్రవ్యాలు రహస్యంగా ఒక చేటినుంచి మరో చేటుకు చేర వేసేందుకు పిల్లలను ఉపయోగించుకుంటారు. వీటి వల్ల పసి మనసులు మసిబారి పోతాయి. ఇలా పలు రకాల సమస్యలతో సతమతమయ్యే పిల్లల పతనావస్థలు ఈ చిత్రంలో

తొరవ 11వ పేజీలో

మధ్యతరగతి విద్యార్థుల పాలిట కల్పతరువు శ్రీ నేతాజీ (MSR) పైలట్ హైస్కూల్



M.V. Subba Reddy
Correspondent

మధ్య తరగతి విద్యార్థుల పాలిట కల్పతరువుగా నెల్లూరు టౌన్ విజయ మహల్ ఎదురుగా శ్రీ నేతాజీ (MSR) పైలట్ హైస్కూల్ 1989 సంవత్సరంలో 60మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ స్కూల్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పాఠ్యాంశాలు బోధిస్తూ మంచి ఫలితాలు సాధిస్తూ ప్రస్తుతం 1200 మంది విద్యార్థులతో కళకళలాడుతూ నెల్లూరు విద్యారంగంలో ఉన్నత స్థానంలో వుంది. స్కూల్ ప్రారంభం నుండి విజయపథంలో నడుస్తూ, తెలుగు మరియు ఇంగ్లీషు మీడియం విద్యార్థులకు వేర్వేరు విశాలమైన పెద్ద భవనాలు, వసతికలిగి, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపుతూ, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతులను నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నది. ఈ విద్యా సంస్థ కరస్పాండెంట్ ఎం.వి.సుబ్బారెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మొదట పాఠ్యాంశ పరిజ్ఞానం ఎంతో అవసరమని, కాంపిటి టివ్ పరీక్షలలో విద్యార్థులు ర్యాంకులు సాధించాలంటే పాఠ్యాంశాలు క్షుణ్ణంగా చదవడం అవసరమని అన్నారు. తమ విద్యాసంస్థ ప్రతి సంవత్సరం APRJC మరియు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష లలో మొదటి 10ర్యాంకులలో 4,5 ర్యాంకులను, కోరుకొండ సైనిక్ స్కూల్ పోటి పరీక్షలలో 6నుండి8 మంది విద్యార్థులు, నవోదయ పోటి పరీక్షలలో 20 నుండి 25 మంది విద్యార్థులు విజయం సాధించారని ఎం.వి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో 132 ప్రథమ, 30ద్వితీయ, 7తృతీయ శ్రేణులలో విద్యార్థులు విజయం సాధించారని, తమ విద్యాసంస్థలో రాష్ట్రం నలుమూలల నుంచి విద్యార్థులు వచ్చి విద్యనభ్యసించడం విశేషమని, ప్రతి సంవత్సరం పదవ తరగతిలో 20 నుండి 25 మంది విద్యార్థులు 500పైన మార్కులు సాధిస్తున్నారని అలాగే ఈ సంవత్సరం 7వ తరగతిలో కూడా 100 శాతం ఫలితాలు సాధించామని ఎం.వి.సుబ్బారెడ్డి తెలిపారు. చదువు తోపాటు అందరికీ ఆరోగ్యం అవసరం కాబట్టి నేతాజీ పైలట్ స్కూల్ వెనుకబడిన ప్రాంతాలైన 10 మండలాలలో ఉచిత నేత్రవైద్య శిబిరాలు నిర్వహించి సుమారు 1000 మందికి పైగా రోగులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి మందులు, కళ్లద్దాలు పంచిపెట్టారు. ఇలాగే అందరూ తమవంత సహాయాన్ని సమాజానికి అందించాలని సుబ్బారెడ్డి గారు కోరుతున్నారు.

తేది17.8.2002 నుండి 23.8.2002వరకు వృషభంలో రాహువు; మిథునంలో శని; కర్కాటకంలో కుజ, గురువులు, 19తేది నుండి కుజుడు సింహంలో; సింహంలో రవి, బుధులు, 21 నుండి కన్యలో బుధుడు; కన్యలో శుక్రుడు; వృశ్చికంలో కేతువు; వృశ్చిక, ధనుర్మకరాలలో చంద్రుడు.

వారఫలాలు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

కుటుంబంలో చిన్నచిన్న స్పర్ధలు. బంధువులతో విరోధాలు వస్తాయి. ఆరోగ్యం కూడా సరిగా ఉండదు. ఆశించినంత ఆదాయం ఉండదు. స్థిరాస్తుల కొనుగోలు అవకాశాలు వస్తాయి. కుటుంబంలో ముఖ్యులకు ఆరోగ్యలోపం ఉంటుంది. రుణాల విషయంగా విభేదాలు రావచ్చును. న్యాయ పరమైన చిక్కుల నెదుర్కొంటారు. శుభకార్యాల నిర్ణయంలో జాప్యం జరగగలదు. అనుకున్న పనులు నెరవేరడానికి ఆలస్యం పడుతుంది.

వృషభం

(కృత్తిక 2,3,4పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2పాదాలు)

ఆర్థికపరంగా బాగానే ఉంటుంది. రుణాలు ఇవ్వడం, తీసుకోవడం రెండూ జరుగుతాయి. అనుకున్నముఖ్యపనుల్లో కదలిక జరుగుతుంది. ప్రతి దానిలో ఎక్కువ వత్తిడి ఉంటుంది. అధికారవర్గ సహకారం పూర్తిగా వుంటుంది. కొత్త పరిచయాలు, దూర ప్రయాణాలు, పెట్టుబడి వాణిజ్యరంగాలలో మంచి అవకాశాలు లభిస్తాయి. శుభ కార్యాలలో పాల్గొంటారు.ఇంట్లో తలపెట్టిన శుభ కార్యం నిర్ణయం కాగలదు. ఉద్యోగార్థులకు అవకాశాలు బాగుంటాయి.

మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

డబ్బు విషయంలో ఇబ్బందులన్నీ సర్దుకుంటాయి. వ్యాపార, వ్యవసాయాభివృద్ధి గోచరిస్తుంది. ఆదాయం పెరుగుతుంది. పెట్టుబడి రంగాలనుండి, స్థిరాస్తుల మీదనుండి రాబడి పెరుగుతుంది. అధికారగణ సహకారం బాగుంటుంది. వస్తువులు నష్టపోతారు. ప్రముఖ వ్యక్తి పరిచయంతో మార్పు గోచరిస్తుంది. రుణాల విషయంలో ఇబ్బందులుండవు. రాజకీయ వర్గాలకు పలుకుబడి ప్రాబల్యం పెరుగుతుంది. కుటుంబంలో శుభకార్యాలు నిర్ణయం కాగలవు.

కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థికి ఇబ్బందులనుండి నెమ్మదిగా బయట పడతారు.స్థిరాస్తుల క్రయ విక్రయాలకు మార్గం సుగమం అవుతుంది. రుణాలు ఆశించే వారికి మంజూరు కాగల అవకాశాలున్నాయి. అధికారుల సహకారం బాగుండి ఉద్యోగులు కొద్దిమేలు పొందుతారు. శుభకార్యాల నిర్ణయాలకు అవకాశం ఉంది. రాజకీయ ప్రఖ్యాతి, కొత్తవారితో పరిచయాలు, అల్పులతో స్వల్పతగాదాలు, పెట్టుబడి అవకాశాలు పెరగడం జరుగుతుంది. విద్యార్థులు మంచికృషి చేస్తారు.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

అధికార వర్గ సహకారం బాగుండి ఉద్యోగులకు మంచి గుర్తింపు ఉంటుంది. ఆదాయం ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. వాణిజ్యరంగంలో మంచి కృషిచేసి స్థిరత్వం పొందుతారు. రాజకీయ వర్గాలకు పలుకుబడి ప్రగతి లభిస్తుంది. క్రయ విక్రయాలలో లాభాలు, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. విద్యార్థులు బాగా కృషిచేయాలి. కుటుంబవ్యక్తులకు గుర్తింపు గౌరవాలు, పదోన్నతులు కలుగవచ్చును. ఉద్యోగ ప్రాప్తి ఉంటుంది.

కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

వృత్తి వ్యాపార వ్యవసాయ రంగాలలో మంచి ఆదాయం, పరిస్థితి ఆశాజనకం ఉండటం, వ్యాపార పెట్టుబడి భాగస్వామ్యం లభించవచ్చును. రాజకీయ వర్గాలకు ఎదురు ప్రయత్నాలు జరుగుతాయి. తండ్రి, సోదరవర్గ బంధువులకు ఆరోగ్యం సరిగా ఉండదు. ఉద్యోగులు అధికారులతో జాగ్రత్తగా మెలగాలి. అనుకున్న పనులకు నిదానంగానే సాగుతాయి.

పంచాంగం

తేది 22 గురువారం శ్రావణ పౌర్ణమి. రాఖీ పండుగ.

ముహూర్తాలు

తేది 18 ఆదివారం ఉదయం 8.45గం.లకు కన్యాలగ్నాన వ్యాపార, ఉపనయన వివాహాలకు.

రాత్రి 8.46గం.లకు మీనలగ్నాన వివాహాలకు.

తేది 21 బుధవారం 10.40గం.లకు తులా లగ్నాన గృహారంభ, వ్యాపార, వివాహాలకు.

రాత్రి 4.16 గం.లకు కర్కాటక లగ్నాన గృహప్రవేశ వివాహాలకు సుముహూర్తాలున్నాయి.

ఆగస్టు తిథులు

శ్రావణ శుద్ధ

తేది 17 శని దశమి రా3.05గం.లకు
తేది 18 ఆది ఏకాదశి రా2.20గం.లకు
తేది 19 సోమ ద్వాదశి రా 1.40గం.లకు
తేది 20 మంగళ త్రయోదశి రా1.25గం.లకు
తేది 21 బుధ చతుర్దశి రా 1.45గం.లకు
తేది 22 గురు పౌర్ణమి రా2.35గం.లకు

శ్రావణ బహుళ

తేది 23 శుక్ర పాడ్యమి రా3.45గం.లకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.,

తుల

(చిత్త 3,4పాదాలు,స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

గతంలో చేసిన పొరపాట్ల ఫలితాన్ని స్వల్పంగా అనుభవించవలసి రావచ్చును. ఆర్థికంగా కొంత కష్టకాలమే వాణిజ్య పెట్టుబడి రంగాలలో డబ్బు సమస్యలు ఏర్పడవచ్చు. పనులు ఆటంకాలతో జరుగుతాయి. రుణ ప్రయత్నాలకు ఆలస్యం కాగలదు. కుటుంబసౌఖ్యం, విద్యా ప్రగతి బాగుంటుంది. వ్యవహారాలలో వ్యతిరేకత ఉంటుంది. రాజకీయ వర్గాలకు ఇబ్బందులు పోరాటం తప్పదు.

వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

పనులు సరిగా జరగక పోవడం, రుణాల సంబంధంగా వ్యవహారాలు జరగడం, ఆర్థికంగా స్వల్ప నష్టాలు, ఉంటాయి. రుణం చేయవలసి రావచ్చును. మనస్తిమితం సరిగా ఉండదు. అనవసర తగాదాలుంటాయి. ఆరోగ్యం లోపిస్తుంది. రాజకీయ వర్గాలకు ప్రజా పలుకుబడి బాగుంటుంది. అధికారుల సహకారం ఉద్యోగులకుండటం, విద్యాప్రగతి బాగుండటం ఉంటుంది. శుభ వార్తలు వింటారు. చిన్న ఉద్యోగ లాభం కలుగుతుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఈ వారం రాబడి ఖర్చులు సమానంగా ఉంటాయి. స్థిరాస్తులపై ఆదాయం వెనక బడుతుంది. అనుకున్నపనులకు సన్నిహితులవల్ల ఆటంకాలుంటాయి. వాణిజ్య, పెట్టుబడి రంగాలలో అవకాశాలు వచ్చి ఆలోచనలు పెరుగుతాయి. కుటుంబ సభ్యులకు ఆరోగ్యలోపం ఉంటుంది. ఇతరఖర్చులు పైన వేసుకోవడం, చిన్నవస్తునష్టం ఉంటుంది. ఉద్యోగార్థులకు అవకాశాలు బాగుంటాయి. అల్పులతో మాటలు పడకతప్పదు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1,2పాదాలు)

ఆదాయవృద్ధి ఉంటుంది. ఆర్థిక పరిపుష్టి ఉంటుంది. తండ్రి వర్గ బంధువుల ఆరోగ్యవార్త వింటారు. రాజకీయ వర్గాలకు కొంత ప్రతికూలత, ఇబ్బందులుంటాయి. వివాహాది శుభకార్యాలు నిర్ణయం కావచ్చును. పెండింగ్ పనులు కొనసాగుతాయి. ఉద్యోగులకు మంచి అధికారవర్గ సహకారం గుర్తింపు ఉంటుంది. విద్యా ప్రగతి బాగుంటుంది. పెట్టుబడి షేర్ల రంగాలలో లాభాలుంటాయి. కొడిగా ఆరోగ్యం ఉంటుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

అనుకున్న ముఖ్య పనులు జరుగుతాయి. ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. విభేదాలు పర్చుబాటు చేసుకొంటారు. ఆశించే రుణాలు రావలసిన బాకీలు కొంతవరకు అందుతాయి. చిన్న ఉద్యోగలాభం జరుగుతుంది. ఉద్యోగులకు అధికారుల అనుకూలత స్థానమార్పు ఉంటుంది. సాంప్రతిక రంగాలవారికి సన్మానాలు అదరణ ఉంటుంది. పెట్టుబడి, వాణిజ్య రంగాలలో కొంత స్తబ్ధత ఉంటుంది. ఇతరులకు సహాయపడటం, అనుకోని ప్రయాణాలు, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. విద్యార్థులకు కొద్దిగా కష్టంగా ఉంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

రాజకీయ వర్గాలకు కొద్దిగా సమస్యలుంటాయి. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. వృత్తి, వ్యాపార వ్యవసాయ రంగాలలో పెరుగుదల రాబడి బాగుంటుంది. పనులు జరుపుకొనేదానికి కొద్ది అదనపు వ్యయముంటుంది. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు స్థాన మార్పులుంటాయి. శుభ కార్యాలలో పాల్గొంటారు.సాంకేతిక సాంస్కృతిక రంగాలవారికి మంచి అవకాశాలు లభిస్తాయి.

జనవాణి

3వ పేజీ కొరవ

తుగ్లక్ పాలనకు బాబు పాలనకు తేడా లేదు

నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. వర్షాలు పడక పోవడంతో పంటలు పండించే పరిస్థితి లేదు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆర్థికస్థితి ఏ మాత్రం మెరుగుపడక అటు చావలేక ఇటు బతకలేక త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ దశలో ప్రజలను ఏదోవిధంగా ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆవైపుగా ఆలోచించక ముందు విద్యుత్ ఛార్జీలు పెంచింది. నిరసన తెలిపిన వారిని నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపింది. ఆ తర్వాత పట్టణాల్లో ఇళ్లపన్నులు నూటికి నూరుశాతం పెంచి, ప్రజల అందోళన తర్వాత 75శాతం చేస్తున్నట్లు ప్రకటించింది. మళ్లీ ఇంతలో విద్యుత్ శాఖ అదనపులోడు డిపాజిట్ల పేరుతో ప్రజలను మళ్లీదోపిడి చేస్తున్నారు. రైతులు, చేనేత కార్మికులు, రొయ్యల రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు. చంద్రబాబు పాలనకు అలనాటి తుగ్లక్ పాలనకు పెద్ద తేడా లేదు.

నెల్లూరు — ఎ. ప్రసాద్

మార్కెట్ వద్ద దెబ్బతిన్నరోడ్డు

నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ ఎదుట రోడ్డు బాగా దెబ్బతిని పోయింది. ఈ మార్గాన నిత్యం వేలాది వాహనాలు వెళ్తాయి. గత వారంలో వర్షం పడినప్పుడు రోడ్డుపై గుంటలు కనపడక పలువురు స్కూటరిస్టులు, సైకిళ్లు నడిపేవారు వీటిలో పడి గాయపడ్డారు. ఈ రోడ్డు శాశ్వత మరమ్మత్తులకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి.

నెల్లూరు — నెల్లూరు వంశీ

వసూలు చేసేసి వాయిదా అంటున్నారు

కేంద్ర, రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన కతిన ఆదేశాల మేరకు రైతులకు సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు ఇచ్చిన రుణాలను ముక్కుపిండి వసూలు చేశారు. విద్యుత్ బిల్లులు సైతం ఈ రీతిలోనే జమ చేసుకొన్నారు. ఇక రైతుల దగ్గర దమ్మిడి రాదని తెలిసి ఇప్పుడు రుణాల వసూలు వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వాలు ప్రకటించడం హాస్యాస్పదంగా వుంది. ధాన్యం, పత్తి, వేరుశెనగ, రొయ్యలు పండించిన రైతులు గిట్టుబాటు ధరలేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఇన్నాళ్లు అంటీ ముట్టనట్లున్న ప్రభుత్వాలు రుణాల వసూళ్లలో ఇలా స్యంగా కళ్లుతెరచి మనసులేని పాషాణ ప్రభుత్వాలన్న విషయం లోకానికి చాటాయి.

గంగవరం — *జి. రామకృష్ణ ప్రసాద్*

కాశ్మీర్ ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలి

జమ్ము కాశ్మీర్‌లో ఎన్నికలు త్వరలో జరగనున్నాయి. ఈ ఎన్నికలను భగ్నం చేయను ఉగ్రవాదులు రకరకాల కుట్రలు పన్నుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ఎన్నికలు సజావుగా నిర్వహించాలి. జమ్ము కాశ్మీర్‌లో అధికార వికేంద్రీకరణ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వివిధ రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపేందుకు మాజీ కేంద్ర మంత్రి, బిజెపి ప్రధాన కార్యదర్శి అరుణ్ జెట్లిని కేంద్రం నియమించింది. కాని అక్కడి రాజకీయ పార్టీలు జెట్లికి ఏమాత్రం సహకరిస్తాయో ఎవరికీ తెలియదు. కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు పారదర్శకంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తే, దేశప్రతిష్ట మరింత ఇనుమడిస్తుంది.

నెల్లూరు — షేక్ చాన్‌బాషా

50 ఏళ్ల క్రితం

3వ పేజీ తొరవ

తున్నవి. దొంగతనాలు పెరిగాయి. ఇతర నేరాలు అధిక మయ్యాయి.

నెల్లూరు ముచ్చట్లు

మునిసిపల్ ఎన్నికలు

12తేది డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి ఇంట్లో జరిగిన యుడిఎఫ్ సమావేశంలో టౌన్ ప్రముఖులతో రెండు కమిటిలు నిర్మించారట. అందులో అభ్యర్థుల నిర్ణయానికి 7మందితో ఒక కమిటీ ఏర్పడింది. అందులో ప్రముఖులెవరయ్యా అంటే అనంత రామయ్య, డాక్టర్ రామచంద్రారెడ్డి, కందికట్టు కన్నయ్య, పరుచూరు రామకోటయ్య, రాయప్ప(కపాడిపాళెం), చెరుకుమూడి సదాశివయ్య ప్రభృతులున్నారని అనధికార వార్త. కాని సదాశివయ్య తాను కమిటిలో లేనంటాడట. ఈయన స్టోన్ హౌస్ పేటలో ఒక అభ్యర్థి అటలెండి. ఆ సమావేశంలోనే మునిసిపల్ ప్రోగ్రాం గూడా నిర్ణయించారట.

ఇప్పటికి వినబడే దాన్నిబట్టి, చాలా కాలంగా వుబలాట పడుతున్న అనంతరామయ్య లాంటి ఒకరిద్దరు తప్ప యుడిఎఫ్ తరపున ముందుకొచ్చి పోటి జేసేవారు కనపడడం లేదట.

***

ఆర్.ఎల్. రెడ్డి పక్షం పోటి గూడా తప్పక వుంటుందని, దీనికి హిందూ మహాసభ సహకారం వుంటుందని తెలుస్తున్నది. డాక్టర్‌రఘునాథసింగు, ఆర్ఎల్. రెడ్డితో చేరబట్టి కన్నయ్య యుడిఎఫ్‌కు పాయ్యాడని ట్రంకు రోడ్డు వార్త.

-విమర్శకుడు

నెల్లూరుసంగతులు

4పేజీ తరువ

తరబడి స్థిరపడిపోయి నకిలీ కుక్కగాటు వ్యాక్సిన్ పట్టుకొన్నానని సంవత్సరాల తరబడి గొప్పలు చెప్పుకొనే డ్రగ్ ఇన్స్ పెక్టర్ లంచాల స్వీకరణే తనద్యూటి అనుకోకుండా, మానవతా హృదయంతో ఆలోచించి మందులపాపుల్లో విచ్చల విడిగా అమ్ముతున్న ఈ ఇంజక్షన్ల అమ్మ కాన్ని ఆపాలి. ప్రిస్క్రిప్షన్ వుంటేగాని వీటిని అమ్మకుండా కట్టడి చేసి ప్రజలు ఈ వ్యసనం బారిన పడకుండా చూడా ల్సిన అవసరం ఎంతైనావుంది.

లక్ష్మణరెడ్డికి రైల్వే పదవి

మాజీ మంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి సంస్థానంలో సభ్యుడు పి.లక్ష్మణరెడ్డి దక్షిణమధ్య రైల్వే సలహా మండలి సభ్యు నిగా నియమితులయ్యారు. రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో వుంటారు. 11తేది విజయవాడలో జరిగిన రైల్వే సలహా మండలి సమావేశంలో పాల్గొని నెల్లూరు రైల్వే స్టేషన్‌లోని ఒకటవ నెంబర్ ప్లాట్ ఫారంపై ఎస్‌టిడి బూత్ పెట్టాలని, టిక్కెట్ కౌంటర్ వద్ద సీనియర్ సిటిజన్స్, మహిళలకు వేరుగా టిక్కెట్లు ఇవ్వాలని సలహా ఇచ్చారు. వేదాయపాళెం స్టేషన్‌లో కృష్ణ, పినాకినీ ఎక్స్‌ప్రెస్‌లను, నెల్లూరు రైల్వే స్టేషన్‌లో జైపూర్, హౌరామెయిల్ లను ఐదు నిమిషాలు ఆపాలని కోరారు. వీటిని లక్ష్మణరెడ్డి సాధిస్తే ఆయన పదవికి సార్థకత లభిస్తుందనాలి.

వేమన జయంతి సభ

నెల్లూరు వర్ధమాన సమాజం వేమన జయంతి సభను 24తేది టౌన్ హాల్‌లో జరుపుతూంది. న్యాయవాది పి.వి.రమణారెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సభలో డాక్టర్ కసిరెడ్డి వెంకటపతిరెడ్డి వేమనతత్వం అనే అంశంపై మాట్లాడు తారు. వక్తను గునుపాటి ఆదిశేషారెడ్డి సన్మానిస్తారని సమాజం అధ్యక్షుడు అగస్త్యరెడ్డి వెంకురెడ్డి చెప్పారు.

మునిసిపల్ అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే

ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఎమ్మెల్యే వివేకానందరెడ్డి మునిసిపల్ అధికారులను హెచ్చరించారు. సోమవారం ఉదయం 25వార్డులో రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే స్థానికులతో మాట్లాడారు. మంచినీటి పంపిణీలో తీవ్ర అసౌకర్యం కలుగుతూందని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. మునిసి పాలిటీ నుంచి మంచినీరు ప్రజలకు సక్రమంగా అందక పోవడానికి విద్యుత్ కోత కారణమన్న అధికారుల వాదనను ఎమ్మెల్యే ఖండించారు. లక్షలు ఖర్చు పెట్టి కొన్న నాసిరకం మోటార్లు తరచూ చెడిపోవడం వల్లే ఈ దుస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంట్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వం కరెంట్ సక్రమంగా ఇవ్వడం లేదని అదనపు లోడ్ డిపాజిట్ల పేరుతో పేద ప్రజలను విద్యుత్ శాఖ దోపిడి చేస్తోందన్నారు. ఇళ్ల పన్నులు పెంచిన మునిసిపాలిటీ కనీస సౌకర్యాల కల్పనలో శ్రద్ధ వహించాలని అన్నారు.

అర్బన్ బ్యాంక్

4వ పేజీ తరువ

రింగ్, సేవింగ్స్ ఖాతాల్లో ప్రజలు కట్టిన డబ్బులనుంచి ఇస్తారు. రుణాలిస్తే డైర క్టర్లు ఇష్టమొచ్చినవారికి, కొన్ని బినామీల పేరున వారే తీసుకొన్నారు. కలెక్షన్ పనులు చేసేందుకు బిల్‌కలెక్టరు, డైరక్టర్లు వెళ్లరు. చివరికి అప్పు తీసుకొన్నవారు ఎంత బకాయివున్నారో ఒక్కసారి కూడా తెలియచేసిన పాపాన పోలేదు. ఏళ్ల తరబడి రిటైర్డ్‌అయిన పోస్టుల భర్తీకూడా చేయడంలేదు. రిజర్వ్‌బ్యాంకు నుంచి పరిశీలకులు వచ్చే సమయాల్లో 50లక్షల మేర వడ్డీవసూలు చేసినట్లు చూపించి అంతా సక్రమంగా జరుగుతున్నట్లు నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారు.

పీడిత తాడిత ప్రజల తరపున పోరాటం చేస్తామని చెప్పే కమ్యూనిస్టులు ఈ బ్యాంక్‌లో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు కోర్టులు ఆదేశించినా ఇవ్వా ల్సిన నష్టపరిహారాలు ఇంతవరకూ ఇవ్వ లేదు. గత నెలలో రహస్యంగా జరుపు కొన్న పాలకపక్ష ఎన్నికల్లో జిల్లా సిపిఐ కార్యదర్శి పముజుల దశరధరామయ్య దొంగ ఓటు వేయడం బ్యాంక్ సభ్యుల్లో చర్చనీయాంశ మయ్యింది. సిపిఐ సహాయ కార్యదర్శి వెంకయ్య సంతకాన్నిజిల్లా కార్యదర్శి ఫోర్జరీచేసి డబ్బులు డ్రా చేసుకొనేందుకు సైతం అర్బన్‌బ్యాంక్ పాలక వర్గం సహకరించడం, రికార్డులు తారుమారు చేయడం తెలిసి అందరూ నోరెళ్ల బెడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఎన్నికైన పాలక వర్గం నిబంధనలకు విరుద్ధంగా ఐదున్నర ఏళ్లు కొనసాగి మరలా వారి నేతృత్వంలో ఎన్నికలు జరుపుకొని, పాతవారే ఎన్నిక కావడంతో ఈ ఎన్నికలు ఎంత పారదర్శకమో అందరూ అర్థం చేసుకోవచ్చు. 80ఏళ్ల చరిత్ర కల్గి కమ్యూనిస్ట్ మేధావులు నేతృత్వం వహించిన అర్బన్ బ్యాంకును రాష్ట్రంలోని దివాళా తీసిన మిగతా బ్యాం కుల మాదిరి తయారవ్వకుండా చూడా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై వుంది.

చిత్రసమీక్ష

9వ పేజీ తరువ

చర్చించబడ్డాయి. వాటికి తగిన పరి ష్కార మార్గాలు చూపబడ్డాయి.

ఇది పిల్లల చిత్రమే అయినా దీని ద్వారా పెద్దలకు సందేశ మివ్వబడింది. డబ్బు సంపాదనే ధ్యేయంగా సాగే ఈ పరుగు వేగపు యుగంలో కొంత కాలాన్ని తల్లిదండ్రులు వారి పిల్లల క్షేమం కోసం, వారి భవిష్యత్తు నిర్మాణం కోసం వారితో గడపటం అవసరం అని పెద్దలకు ఈ చిత్రం హిత బోధ చేసింది. తల్లిదం డ్రులు శ్రద్ధ చూపి పెంచిన పిల్లలకు, తల్లిదండ్రుల అశ్రద్ధకు బలైన పిల్లలకు వుండే తేడాను ఎత్తిచూపింది. పెద్దలకు కనువిప్పు కలిగించింది. ఇది మంచి ప్రయత్నమే. ఒక ప్రేమకథ దీనికి జత చేయబడింది.

కళాతపస్వి ప్రముఖ దర్శకుడు కె. విశ్వనాధ్ కీలకమైన పాత్ర పోషించి, గొప్పగా నటించాడు. జాకీర్, సిరి ప్రేమ జంటగా నటించారు. సానా యాదిరెడ్డి చిత్రాన్ని నిర్మించాడు. బాగా బ్రతికిన విశ్వనాధంకు (కె.విశ్వనాధ్) కొడుకు కోడలు, మనవడు వున్నారు. మనమ డంటే అతనికెంతో ఇష్టం. వాడిని అభి వృద్ధికి తీసుక రావాలన్నది ఆయన ధ్యేయం. కొన్ని కారణాలవల్ల విశ్వనాధం ఇల్లువదలి వెళ్లవలసి వస్తుంది. ఆయ నకు మనవడిని వదలి వెళ్లటం బాధని పిస్తుంది. ఒక మధ్య రకం కాలనీ చేరు కుంటాడు. అక్కడి ప్రజలంతా బిజీగా పరుగులు తీస్తుంటారు. డబ్బు సంపాదన కోసం జీవన పోరాటం సాగిస్తుంటారు. వారి పిల్లల విషయం పట్టించుకోరు. కొన్ని కుటుంబాల పిల్లలతో విశ్వనా ధంకు పరిచయం ఏర్పడుతుంది. జాకీర్, సిరి ప్రేమికులుగా వారి ప్రేమ వ్యవహా రాలకు పిల్లలను మధ్యవర్తులుగా ఉప యోగించుకుంటూ వుంటారు. అది విశ్వనాధంకు నచ్చదు. విశ్వనాధం పిల్లల బాగు కోసం పెద్దల మనస్తత్వాలు మార్చేందుకు పోరాటం సాగిస్తాడు.



మూలపేట సరస్వతీ సమాజంలో రెండేళ్ల పాటు ఆంధ్ర మహాభారతాన్ని ప్రవచించిన సాహితీవేత్త మోహన రంగాపాలయ్యను సన్మానిస్తున్న సమాజం నిర్వాహకులు ఆంజనేయులు, బాలసుబ్రహ్మణ్యం, రామారెడ్డి, నాగరాజారావు.

అశోక్ కుమార్ దర్శకత్వం పర్వా లేదు. చిత్రం మమారుగా వుంది.

కాదండీ

9వ పేజీ తరువ

చిత్రాలకు పాటలు వ్రాశారు. మరాఠీ సినీ గేయ రచయిత్రిగా మంచిపేరు తెచ్చుకొన్న షెల్కె ఇటీవల తన 80 యేట పూనాలో మరణించారు. ఏడు కవితా సంపుటాలు, పది కథాసంపు టాలు, పది నవలలు సైతం ఈమె వ్రాశారు.

సినిమా

9వ పేజీ తరువ

పాత్రలే వస్తుండడంతో హీరో జగపతి బాబు కథ బాగున్న చిత్రాలనే ఎంచు కొంటూ ఇప్పుడు శివరామరాజు చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం మూటింగ్ గ్యాప్‌లో మాట్లాడుతూ సిని మాల్లో ట్రెండ్ మారదు, కాని ఇక్కడ కొందరు రకరకాల పదాలు సృష్టిస్తుం టారు. ఒక్కొరకమైన సినిమాకు ఒక్కో విధమైన గ్యాప్ వస్తుంది. ఇలా ట్రెండ్ మారిందనే మాట నిజమైతే ఇప్పుడు చిరంజీవిగారు నటించిన 'ఇంద్ర' ఇంత సక్సెస్ ఎందుకయ్యిందో వారినే చెప్పమ నండి. అన్నీ సక్సెస్‌లు ఎవరికీ ఎప్పుడూ వుండవు. ఆ హీరోకి సక్సెస్‌లు తగ్గాయట కదా? అని తెలుగు సినీ పరిశ్రమలో అడ్డమైన సోది, గ్యాసిప్స్ మాట్లాడేవారే ఎక్కువని జగపతిబాబు చెప్పుకొచ్చారు.

ఓం నారాయణ **గొలగమూడి** ఆది నారాయణ

భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి 20వ ఆరాధన మహోత్సవం



గొలగమూడి గ్రామంలో భగవాన్ శ్రీ వెంకయ్యస్వామివారి 20వ ఆరాధన మహోత్సవములు **2002వ సం॥ ఆగష్టు నెల 21, 22, 23, 24** తేదీలలో శ్రీ స్వామివారి సమాధి మందిరము నందు జరుపబడును. కాన భక్తులెల్లరు ఈ మహోత్సవములో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము. ప్రతిరోజు నిరంతర అన్నదానం, విశేషపూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును.

ఆరాధన

21-8-02 బుధవారం	22-8-02 గురువారం	23-8-02 శుక్రవారం	24-8-02 శనివారం
సా. గం. 4 లకు	ఉ. 10 గం. అశ్వవాహనం	రాత్రి గం.10 లకు	ఉ. 10 గం. రథోత్సవం
గజవాహన మహోత్సవం	రాత్రి 10 గం. శేషవాహనం	గరుడ వాహన మహోత్సవం	రాత్రి 7 గం. తెప్పోత్సవం

ఇట్లు, ప్రత్తి శేషాచలం, చక్కిరాల శ్యామ్, తిరుపతి వెంకటేశ్వరరావు, అడ్‌హాక్ కమిటి ఆఫ్ రిసీవర్స్

భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి హ్యూమానిటేరియన్ మిషన్, గొలగమూడి-524 123. నెల్లూరు జిల్లా. ఫోన్ : 341816

RR ADS - Ph. 332077



శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి



శ్రీమతి పినబాక లక్ష్మి



శ్రీ సి.వి.శేషారెడ్డి
డిసిసి అధ్యక్షులు

కృతజ్ఞతలు

కాంగ్రెస్ కార్యకర్తగా చేసిన సేవలకు గుర్తింపుగా నాపై నమ్మకముంచి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించి నా రాజకీయ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న నా దైవం

శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి

హృదయపూర్వక కృతజ్ఞతలు



సి.హెచ్. హరిబాబు యాదవ్
యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

Registered : RN 1156 / 57

No. Plg. / RNP / 52 / 6 / 2000

జిల్లావార్తలు

5వ పేజీ తొరవ

ఉపప్రధాని పెదవి విప్పరు. పాకిస్తాన్ అధ్యక్షుడు ముషారఫ్ భూతాన్ని చూపిస్తూ పది లక్షల మంది సైనికులను సరిహద్దు రేఖ వద్ద మోహరించి ఏం సాధించారు. అమెరికా రక్షణ మంత్రి పావెల్ కాశ్మీర్ వ్యవహారాన్ని అంతర్జాతీయ సమస్య అని చెబితే ఖండించే వారు లేరు. మన విదేశాంగ విధానం దిగేడుస్తోంది. సైనికుల శవపేటికల్లో మామూళ్లు తిన్నవాళ్లు కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం పనికి ఆహారం బియ్యాన్ని ఆశించి గుజరాత్ మారణ హోమాన్ని పట్టించుకోకుండా గమ్మున నుండి పోయింది. ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ బియ్యాన్ని భోం చేస్తున్నారని సవాలక్ష ఆధారాలు బయటపడ్డా పట్టించుకొనేవారు లేరు. తెలుగు గంగ బ్రాంచ్ కాల్వలు త్రవ్వకుండా కాలువకు సత్యసాయి ట్రస్ట్ నిధులతో లైనింగ్ చేయడం జిల్లా ప్రజలకు ద్రోహం చేయడమేనన్నారు. చంద్రబాబు నాయుడు రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు 300కోట్లు సిద్ధం చేసుకొని వాటితో గెలవాలన్న తలంపుతో వున్నాడన్నారు. డబ్బుతో ఎన్నికల్లో గెల్చే పనైతే టాటా, బిర్లాలు ఎప్పుడో ప్రధానమంత్రులయ్యే వారని జనార్దనరెడ్డి చమత్కరించారు.

రాపూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో జిల్లాలో జరిగే అన్ని ఉద్యమాలకు డిసిసి అధ్యక్షుడొక్కడే నేతృత్వం వహించేవాడు. ఇప్పుడు ఆయనకు 98మంది సభ్యులు తోడున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను కార్యకర్తలు ధైర్యంగా బయటపెట్టాలి. ఇటువంటి కార్యకర్తలకు కాంగ్రెస్ పెద్దలు అండగావుండాలన్నారు. జిల్లా అధికార యంత్రాంగం నిద్రపోతూంది. ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యపై దాడి చేసిన వారిపై కేసు పెట్టను వారికి తీరిక దొరకలేదని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే పనబాక లక్ష్మి మాట్లాడుతూ సోనియాగాంధీ నాయకత్వంలో పార్టీలో మహిళలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి మాట్లాడుతూ సర్వకాల సర్వావస్థలలో పార్టీ కార్యకర్తలకు అండగా వుంటానన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే రాజ్యలక్ష్మమ్మ మాట్లాడుతూ పార్టీ పదవులు పొందినవాళ్లు గమ్మున కూర్చోకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జడ్పీ ఛైర్మన్ చెంచల బాబు యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల అధికారాలను హరించివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య, పూసల రంగయ్య, డాక్టర్ సుందరరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు సభలో మాట్లాడారు. డిసిసి అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి తన కార్యవర్గంలోని సభ్యుల చేత ప్రమాణ స్వీకారాలు చేయించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ సమావేశానికి తరలి వచ్చారు. పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉదత వెంకట్రావ్ యాదవ్ చివరన వందనాలు చెల్లించారు.

బుచ్చి ఆసుపత్రికి అవినీతి జబ్బు

బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రభుత్వాస్పత్రికి అవినీతి జబ్బు సోకింది. ఈ ఆసుపత్రికి వచ్చేనిధులు ఎక్కడికి పోతున్నాయో అర్థంకాని పరిస్థితి నెలకొని వుంది. ఇక్కడకు వచ్చే రోగులకు తెల్ల మాత్రలు, మరీ ఎక్కువ నీళ్లుకలిపిన పెన్సిలిన్ ఇంజెక్షన్స్ మాత్రమే వేస్తున్నారు. అదేమంటే బడ్జెట్ లేదు, రాలేదు; మమ్మల్నిఏం చేయమంటారు అంటున్నారు. దీనికితోడు ఇక్కడ పనిచేసే ఇద్దరు డాక్టర్లు ఎప్పుడూ ఒకరిమీద ఒకరు చాడీలు చెప్పుకొంటూ ఇద్దరూ కలిసి తిట్టుకోవడం, పిటీషన్లు పెట్టుకోవడానికే ఉన్న సమయం కాస్త సరిపోతుంది. ఇటీవల ఇద్దరూ కలిసి ఒకరి మీద ఒకరు వాదులు పెట్టుకొని ఒకరు కోర్టుకు, ఇంకొకరు వేరే పనిమీద వెళ్లిపోతే రోగులను నర్సులు చూసి తెల్ల మాత్రలు యిచ్చిపంపారు. గత ఏడాది అడ్వయిజరీ కమిటీ నిధులనుంచి 40వేల రూపాయల నిధులను అత్యవసర మందుల కొనుగోలు కోసం ఖర్చు పెట్టినట్లు రికార్డులు చూపుతున్నాయి. ఈ మందులు ఎవరు ఎప్పుడు కొన్నారు, ఎవరికి ఇచ్చారన్నది ఆదేవుడికే ఎరుక? ఈ కొనుగోలుకు సంబంధించిన ఓచర్ నంబర్స్‌తో సహా తప్పుల తడికలుగా వుండడం విశేషం. సాధారణంగా ప్రభుత్వం నుంచి ఏ విధమైన వస్తువులుకాని, మందులుకాని వచ్చినా డాక్టర్ల పర్యవేక్షణలో కింద స్థాయి సిబ్బందికి అందజేసి వారి దగ్గరనుంచి ఫలానా సరుకు నాకు ముట్టినది, నా ఆధీనంలో ఉందని సంతకం తీసుకొంటారు. మరి మందుల విషయంలో ఆ నిబంధనలు ఎందుకు పాటించలేదో తెలియని పరిస్థితి. ఆసుపత్రి రికార్డుల్లో మాత్రం వేలాది రూపాయల విలువచేసే డిస్పోజబుల్ సిరంజులు వస్తున్నట్లుంది. మరి అవి ఎవరికి ఇస్తున్నట్లు రోగులకా, లేక కాలువ పక్కన ఉండే మెడికల్ షాపువాళ్లకా, అనేది పరిశీలిస్తేనేగాని తెలీదు. కలెక్టర్ గారూ, తమరు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులను స్వయంగా చూస్తూ దడదడ లాడిస్తున్నారు. బుచ్చిరెడ్డిపాళెం ఆసుపత్రిలోని అవినీతి సంగతి కూడా ఒకసారి పరిశీలించండి సార్.

పల్లె ప్రజలకు పినాకినీ సేవలు

పట్టణాలు ముఖ్యమైన గ్రామాలలోనే కాకుండా ప్రతి మారుమూల పల్లెలో సైతం పినాకినీ గ్రామీణబ్యాంక్ సేవలందించాలనే లక్ష్యంతో పనిచేస్తూందని ఆ బ్యాంక్ ఛైర్మన్ ఎం. శ్రీహరిప్రసాద్ చెప్పారు. ఉదయగిరి మండలంలోని దుంపవారిపల్లెలో ఇప్పటి వరకు ఏ బ్యాంక్ సేవలందించ లేదన్న విషయం గ్రహించి ఆ గ్రామాన్నిగండిపాళెం పినాకినీ గ్రామీణ బ్యాంక్‌శాఖ దత్తతతీసుకొని తొలి విడతగా గత మంగళవారం రైతు సదస్సు ఏర్పాటు చేసింది. ఆ సదస్సులో ముఖ్యఅతిథిగా ఛైర్మన్ శ్రీహరిప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. పట్టణ ప్రజలకు సేవలందించేందుకు పలు కమర్షియల్ బ్యాంకులు పరుగులు తీస్తున్నాయని, అయితే పినాకినీ గ్రామీణబ్యాంక్ వారి దోవలో కాకుండా లాభాపేక్ష లేకుండా పల్లెప్రజలపై దృష్టిపెట్టి వారికి ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు రైతులకు అన్నివిధాల సహకరించేందుకు ప్రణాళికలో తయారు చేస్తుందన్నారు. రుణాలు తీసుకొన్న రైతులు సకాలంలో చెల్లిస్తే తిరిగి రెట్టింపు రుణం ఇవ్వడానికి ఎటువంటి ఇబ్బందిలేదని, సకాలంలో చెల్లించకపోతే నిర్మొహమాటంగా చట్ట ప్రకారం వసూలు చేస్తామన్నారు. గండిపాళెం శాఖ దుంపవారి పల్లెలో ఒకేరోజు 27మంది రైతులకు ఏడు లక్షల రూపాయలు పంట రుణాలు అందించిందని దీనికి ఆ శాఖ మేనేజరు జి. వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆఫీసర్ నరసింహాలు వారి సిబ్బంది అభినందనీయులని ఛైర్మన్ శ్రీహరి ప్రసాద్, ఏరియా మేనేజరు గడ్డం చంద్రశేఖర్‌లు రైతుల సమక్షంలో ప్రశంసించారు.

వెంకయ్యస్వామి ఆరాధన

గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధనా మహోత్సవాలు ఈ నెల 21, 22, 23, 24తేదిలలో స్వామి సమాధి మందిరంలో జరుగుతాయి. 21తేది గజ వాహనోత్సవం, 22తేది అశ్వవాహనం, 23తేది గరుడ వాహన మహోత్సవం, 24తేది ఆరాధనా మహోత్సవం జరుగుతుంది. వీటితోపాటు ఉదయంపూట స్వామికి సుప్రభాతసేవ, అభిషేకం పూజ, హారతి, ప్రసాద వినియోగ కార్యక్రమాలుంటాయి. ప్రతిరోజు రాత్రి జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో భక్త మార్కండేయ, సీతా కళ్యాణం, సత్యహరిశ్చంద్ర, గయోపాఖ్యానం, చింతామణి, అన్నమయ్య, శ్రీరామాంజనేయ యుద్ధం, వాటకాలు ప్రదర్శిస్తారు. ఆరాధనా మహోత్సవాల సందర్భంగా 24గంటలు ఆలయం తెరచి వుంచుతామని ఆలయ అడహక్ కమిటీ రిసీవర్లు న్యాయవాదులు శేషాచలం, శ్యామ్, టి.వి.రావు చెప్పారు.

పండుగ తర్వాత కనపడని పిల్లలు

చదువుల పండుగ హడావుడిలో మంత్రులు, జిల్లాకలెక్టరు, విద్యాశాఖాధికారులు బయట తిరుగుతున్న పిల్లలను స్కూళ్లకు పట్టుకొచ్చి వారిచేత ఇంజనీర్లు, డాక్టర్లు, టీచర్లు అవుతామని చిలక పలుకులు పలికించారు. 12తేది నుంచి బళ్లలో చేర్పించిన పిల్లలు చాలామంది గైర్హాజరవుతున్నారు. వీరిలో తీర ప్రాంత గ్రామాల పిల్లలు, గిరిజనులు అధికంగా వున్నారు. తోటపల్లి గూడూరు మండలం కోడూరు అప్పరు ప్రయిమరీ పాఠశాలలో హాజరు చాలా వరకు తగ్గిపోయింది. ఇటీవల మంత్రి తనిఖీలో ఈ వాస్తవం బయటపడింది. ఉపాధ్యాయులలో దొక్కుశుద్ధి, గ్రామాణులతో కలసి పోగలిగి పని చేసినపుడు మాత్రమే బడిమానేసిన వాళ్లు తిరిగి వస్తారు.

సబ్ స్టేషన్ నిర్మాణంలో బిజెపి వితండవాదం

పరుకూరు గ్రామంలో నిర్మించ తలపెట్టిన 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంలో అభిప్రాయ భేదాలు తలెత్తాయి. గ్రామపంచాయితీ తీర్మానం చేసుకొని ప్రభుత్వస్థలంలో నిర్మాణం తలపెట్టారు. ఊరంతా ఒకదారి అయితే ఉలిపికట్టె దొకదారి అన్నట్లు గ్రామ బిజెపి నాయకులు ఈ నిర్మాణ విషయంలో మతతపేచీ పెట్టారు. దొరువును పూడ్చి కట్టాలని, శ్మశానానికి ఈ స్థలం కేటాయించాలన్నది వీరి వాదన. మెజారిటీ గ్రామస్తులు తమ గ్రామానికి చాలా శ్మశానాలు ఉన్నాయని ఇబ్బందిలేదని చెబుతున్నారు. 8తేది సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోడూరు పర్యటనలో ఉండగా గ్రామస్తులు, సర్పంచ్, ఉప సర్పంచ్ నాయకత్వంలో యథాతథంగా నిర్మాణం జరిపించాలని కోరారు. పోలీసు పహారాతో సాఫీగా సబ్ స్టేషన్ నిర్మాణపనులు ప్రారంభమైనాయి.

పెళ్లి భోజనం తిని 14మందికి అస్వస్థత

ఇందుకూరు పేట మండలం నిడుముసలి గ్రామంలో ఆదివారం రాత్రి కలుషిత ఆహారం తిని 14మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.గ్రామంలోని ఎస్సీ కాలనీలో పెళ్లి విందుకు హాజరైన వారిలో 14మంది తిన్న ఆహారం కలుషితమైంది కావడంతో కడుపులో తిప్పి విరోచనాలయ్యాయి. ఈ మేరకు గ్రామస్తులు ఇందుకూరుపేట ఎమ్మార్వోకు సమాచారం అందచేశారు. దీంతో వైద్య సిబ్బంది గ్రామానికివెళ్లి చికిత్స చేయడంతో అస్వస్థతకు గురైనవారు కోలుకుంటున్నారు. సోమవారం బాధితులను పరామర్శించిన ఎమ్మార్వో డి.మురళీ మోహన్ రావు ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని చెప్పారు.

దక్షిణ భారతదేశంలో అతిపెద్ద సంతాన సాఫల్య కేంద్రం



డా॥ సుధాకర్ గారితో
మూరం కళ్యాణ - కృష్ణయ్య
పాటూరు, నెల్లూరు జిల్లా

మాకు వివాహమై 6సం॥లు అయినను సంతానము కలుగలేదు. నెల్లూరులోని సామ్రాట్ క్లినిక్‌లో చికిత్స చేయించుకున్న అనంతరం తక్కువ ఖర్చుతో చక్కని బాబు పుట్టినాడు. మాకు సంతాన భాగ్యం కల్పించిన డా॥ సుధాకర్, డా॥ విజయలక్ష్మి గార్లకు మా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము



సామ్రాట్ క్లినిక్
& టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్

ఆర్.టి.సి. బస్టాండు ప్రక్కన, శోధన్‌నగర్, నెల్లూరు. ఫోన్: 0861 -332137



ఆహ్వానము

శ్రీ కామాక్షి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

బుజబుజనెల్లూరు మిట్టమీద
(వికలాంగుల కాలనీ)
శ్రీ జెకె.రెడ్డినగర్‌లో నిర్మించబడిన
దేవాలయము నందు విగ్రహ ప్రదాత
మూరం జయలక్ష్మి గారి కుమారుడు
శ్రీయుతులు మూరం కాశీమోహన్ - విజయలక్ష్మి
(Prop: Sandya Stationary & Fancies. Opp: Town Hall, Nellore)

దంపతులచే శ్రీ కామాక్షి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట. 23.8.2002 శుక్రవారం ఉదయం 8.22 నుండి 8.26 మధ్య శుభదినమున జరుపబడును. భక్తులెల్లరు పై కార్యక్రమములందు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులగుదురని కోరుచున్నాము.

ఆలయధర్మకర్తలు
సిరిగిరి కోటయ్య - వెంకటలక్ష్మమ్మ
మరియు భక్త బృందం

చందన శ్రావణమాసంలో కూడా

ఆషాఢ మాస డిస్కౌంట్ అమ్మకాలు

కంచిపట్టు చీరలు, ధర్మవరం, ఆరణి పట్టుచీరలు, ఫ్యాన్సీ సిల్క్, హ్యాండ్‌లూమ్, సింథటిక్ చీరలు, షూటింగ్స్ & షర్టింగ్స్, రెడీమేడ్స్, చిల్డ్రన్స్ వేర్, బెడ్‌షీట్స్, పంజాబీ డ్రస్సెస్, వేలాది రకాలు అత్యంత తగ్గింపు ధరలకే

ఈ అవకాశం ఆగస్టు 24వ తేది వరకు మాత్రమే

చందన బ్రదర్స్
లేడీస్ & జెంట్స్ క్లాత్ షోరూమ్
జి.టి. రోడ్, ఫోన్: 323420
నెల్లూరు

WE ACCEPT ALL MAJOR BANK CARDS

Raji Ads. Ph:327721

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.